ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎంప్లాయీస్ యూనియన్
వరంగల్ డివిజన్ అధ్యక్షురాలు కళ్యాణి

నవతెలంగాణ- హనుమకొండ

ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షురాలు వి కళ్యాణి డిమాండ్ చేశారు. ఎల్ఐసి లోని కేంద్ర ఉద్యోగ సంఘాలైన ఎల్ఐసి క్లాస్ వన్ ఆఫీసర్స్ ఫెడరేషన్ 'ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎల్ఐసి ఎం ప్లాయీస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సంయుక్తంగా దేశవ్యాప్త పిలుపు మేరకు హనుమకొండ బాలస ముద్రంలోని ఎల్ఐసీ కార్యాలయంలో బుధవారం లంచ్ అవర్‌లో నిరసన తెలిపారు. కుటుంబ పింఛన్ 30శాతం పెంచవచ్చని ఎల్ఐసి యాజమాన్యం కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించామన్నారు. నాలుగు సంవత్సరాలు కావస్తున్నా అమలు జరపకపోవడం శోచనీయమని అన్నారు. ఎల్ఐసి ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని కళ్యాణి పేర్కొన్నారు. ఐసిఈయు వరంగల్ డివిజన్



ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ మాట్లాడుతూ... ఎల్ఐసి యాజమాన్యం ఎన్ పిఎస్‌లో తన కాంట్రిబ్యూషన్ 10 నుండి 14 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ కోసం ఎల్ఐసి యాజమాన్యం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని అన్నారు. సంస్థలో పదవీ విరమణ పొందే ఉద్యోగుల శాతం అధికంగా ఉందని, ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ప్రపంచాన్ని ఎదుర్కోవాలంటే నూతన ఉద్యోగ నియామకాలను సత్వరమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇతర సంస్థల యాజమాన్యాలు 14శాతం తన కాంట్రిబ్యూషన్‌ను పీఎఫ్ విభాగానికి తమ ఉద్యోగుల భవిష్య నిధికై సమకూరుస్తున్నాయని తెలిపారు. ఎల్ఐసి యాజ మాన్యం కూడా అదే బాటలో పయనించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల మెడిక్లెం పథకంలో మరియు హౌసింగ్ లోన్ లో మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. అదనపు క్యాజువల్ లీవ్ నకు ప్రత్యామ్నాయ మార్గాన్ని కూడా ఎల్ఐసి సూచించాలని డిమాండ్ చేశారు. మొబైల్ మరియుఫర్నిచర్ అడ్వా న్సులను క్లాస్ త్రీ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి క్లాస్ వన్ ఫెడరేషన్,వరంగల్ డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ యాజమాన్యానికి చార్టరాఫ్ డిమాండ్స్ సమర్పించి ఏడాది కావస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రత్యక్ష పోరాటానికి ఉద్యో గులందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్, ఎల్ఐసి క్లాస్-1 అధికారులు, క్లాస్ త్రీ అండ్ ఫోర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

గ్రామపంచాయతీ కార్మికుల వంటావార్పు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గ్రామపంచాయతీ కార్మికులు అన్నారు. సమస్యలు పరిష్క రించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వంట వార్పు తో నిరసన వ్యక్తం చేసి సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ పారిశుద్ధ్యం శానిటేషన్, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు అందుబాటులో ఉండే తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ఆలేటి దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సతీష్, రమేష్ వెంకటేష్, ప్రమీల, ఈశ్వరి, రాజమ్మ, శంకర్, భద్రమ్మ, రాధ, వివిధ గ్రామాల పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.



వరదల నష్ట నివారణ చర్యలు ఎక్కడ?

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరద నష్టం సంభవించి వారం రోజులు దాటిన నష్ట నివారణ చర్యలను ప్రభుత్వం చేపట్టకపోవడం దురదష్టకరమని సిపిఐఎం ములుగు జిల్లా కార్య దర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని పసర గ్రామం లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది, వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జూలై 26వ తేదీన కురిసిన భారీ వర్షాలకు రోడ్లు తెగిపోగా ఆ రోజు నుండి రవాణా సౌకర్యం ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందన్నారు. ఆ తరువాత రోడ్లు మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. ఇసుక లారీలు ఇతర వాహనాలు నడుస్తున్నా కూడా ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను నడపకపోవడం ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారన్నారు. 163 జాతీయ రహదారిపై నడిచే బస్సులు చత్తీస్గఢ్ విశాఖపట్నం భద్రాచలం ఇతర ఇతర దూర ప్రయాణం చేసే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేట్ వాహనదారులు చార్జీలు విపరీతంగా వసూలు చేస్తున్నారని, బస్సు సౌకర్యాలను పునరుద్ధరించాలని కోరారు. గుండ్ల వాగు ప్రాజెక్టు నుండి మొదలుకొని మోట్ల గూడెం వరకు 300కు పైగా ఎకరాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి భూములు పనికిరాకుండా పోయాయని అన్నారు. వరదల వల్ల భూముల హద్దులు చెరిగిపోయి ఎవరి భూమి ఎక్కడ వరకు ఉందో తెలి యని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం సర్వే చేసి లెవెల్ చేసి ఇవ్వాలని లేదంటే ఎకరానికి 50వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం రైతులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల చిట్టిబాబు తీగల ఆగి రెడ్డి గుంది రాజేష్ ఖతం సూర్యనారాయణ, మద్యం మోహన్ రెడ్డి, అంబాల మురళి గాజుల బిక్షపతి, రమేషు, యానాల ధర్మారెడ్డి పాల్గొన్నారు.



వరద బాధితులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-మహాదేవపూర్

వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఐ(ఎం) బృందం జిల్లాలోని అన్ని మండలాలలో వరద ప్రాంతాలను సందర్శనలో భాగంగా బుధవారం మహదేవపూర్, పలిమెల మండలాల గ్రామాలను సందర్శించింది. నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించింది. మునిగిపోయిన పత్తి మిర్చి పంటలను పరిశీలించారు. అన్నారం నుండి మేడిగడ్డ వరకు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ వరకు అన్నారం బ్యారేజీ గేట్లు ఎత్తివేయాలని లేదా ఈ ప్రకారంగా నష్టపోయిన భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తెగిపోయిన చెరువులు కుంటలను వెంటనే మరమ్మత్తులు చేయాలని అన్నారు. ముఖ్యంగా మొరంచ గ్రామం అన్ని విధాల నష్టపోయిందని ప్రభుత్వాలు గ్రామాన్ని సందర్శించి ఆదుకోవాలని కోరారు. ఎన్నారైలు నష్టపోయిన బాధితులకు విరాళాలు ప్రకటిం చాలని, సినిమా రంగానికి చెందిన ప్రముఖులు వరద బాధితులను ఆదుకో వాలని కోరారు. రాష్ట్రంలో జిల్లాలో రేపటి నుండి విరాళాలు సేకరించి వారి కుటుంబాలను ఆదుకుంటామని ప్రతి ఒక్కరు విరాళాలు అందించాలని కోరారు. వరదకు గురైన గ్రామాలలో మురుగునీటి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సూరారం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో బంధుసాయులు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు వరద ప్రాంతాలను సందర్శించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలన

నవతెలంగాణ -మహాముత్తారం

భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను నష్టపరిహారంగా ముపై వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలో ముత్తారం, యమన్ పల్లి, నిమ్మగూడెం, పెగడపల్లి, కనుకు నూర్ పర్య టించారు. గ్రామాల్లో రైతులను కలిసి వారి పొలాలు, చేనులు ఇసుక మేటలు, గ్రామంలో ఇంటి గోడలు కూలిన వాటిని పరిశీలించారు. పంట నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఆయన డిమాం డ్ చేశారు. అనంతరం జీపి కార్మికులు సమ్మెలో ఉండడంతో స్వయంగా ఆయనే కనుకునూర్ గ్రామ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్, కార్మిక సంఘం నాయకులు చిన్న రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

కుట్రలకు భయపడేదే లేదు....

టిక్కెట్ నాకే వస్తుంది...
ముచ్చటగా మూడోసారి గెలుస్తా...
ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ -జనగామ

తనకు టిఆర్ఎస్ పార్టీ టికెట్ రాకుండా చేస్తున్న కుట్రలకు కుతంత్రాలకు భయపడేది లేదని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధ వారం స్థానిక భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బీసీ బంద్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జనగామ నియోజక వర్గంలోని 300 మంది బీసీలకు రూ లక్ష చొప్పున బీసీ బంద్ చెక్కులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న కుల వత్తులదారులను ఆర్థి కంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా లక్ష రూపాయల ఆర్థిక సహా య పథకాన్ని పెట్టిందన్నారు. జిల్లాలో లక్ష ఆర్థిక సహాయం కోసం సుమారు 5258 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించగా 3684 లబ్ధిదారు



ఎంపికైనట్టు తెలిపారు. ప్రస్తుతం దాదాపు 298, మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందించామని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులందరికీ హార్థిక సహాయం మరో విడుదల అందించుటకు స్వయంగా నేనే తీసు కొంటానని హామీ ఇచ్చారు. జనగామ నియోజకవర్గంలోని అర్హు లైన బీసీలు అందరికీ బీసీ బంద్ లభిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న అన్నారు. రాష్ట్రం ప్రపంచంలోనే నెంబర్ వన్ గ్రీన్ సిటీగా నిలిచిందన్నారు. కాళేశ్వరం పథకం ద్వారా తక్కువ సమయంలోనే అత్యధిక ప్రాంతాలకు నిరం ధించిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శమన్నారు. దేశంలో కాంగ్రెస్ బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను అమలు చేయలేకపోతున్నారన్నారు. రాబోయే ఎన్ని కల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథకాలను చూసి మరోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. తనకు టిక్కెట్ రాకుండా ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చెల్లవన్నారు. బీఆర్ఎస్ పార్టీ మొదట గెలిచే పది సీట్లలో జన గామ నియోజకవర్గం ఉందన్నారు. తాము నిచ్చేం తగా ఉండొచ్చనని ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు హామీ ఇచ్చినట్లు చెప్పారు. ముచ్చటగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని మాట్లాడిన తాను నెరసిపో యేది లేదన్నారు. తమను మరోసారి ప్రజలు ఆశీ ర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీసీ బందు పథకాన్ని దశలవారీగా అర్హులందరికీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకాల జమున, జనగామ నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ , సర్పంచులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థిక సాధికారత సాధించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-గోవిందరావుపేట

సమాజంలో ప్రతి మహిళ ఆర్థిక సాధికారత సాధించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో జిల్లా పశు వైద్యా ధికారి డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వ ర్యంలో 100 కుటుంబాల మహిళలకు ఒక్క కుటుంబానికి 20 చొప్పున కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరై పంపిణీ చేసి స్థానిక మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయం చేస్తూనే గృహంలో కోడి పిల్లల పెంపకంతో కూడా ఆర్థిక ప్రగతిని సాధించవచ్చు అని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రాజెక్టు నగర్ గ్రామాన్ని పరిగణలోకి తీసుకొని జిల్లా మామునూర్ పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు మరియు జూనియర్ డాక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవడం అందరమూ హర్షించదగ్గ విషయమని అన్నారు. ఒక్కొక్క కుటుం బానికి 20 కోడి పిల్లలు కోడి పిల్లలకు దాన మరియు నీరు పెట్టేందుకు అవ సరమైన ఎక్విప్మెంట్స్ పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. జరిగిన ఉపద్ర వాన్ని తలుచుకుంటూ కుంగిపోకుండా అంది వచ్చిన ఈ అవకాశాన్ని గ్రామ స్తులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక మంలో సర్పంచి సనప సమ్మయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ అమరేశ్వరి డాక్టర్ హనుమంతరావు మరియు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ లతోపాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మిక హక్కుల కోసం ఉద్యమిస్తాం : కేజీకేఎస్

నవతెలంగాణ - ములుగు



కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు అమరుల యాదిలో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏరియా హాస్పిటల్ లో ఎక్సైజ్ సీఐ సుదీర్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గీత కార్మికుల హక్కుల కోసం పని చేసి అమరులు అయిన వారిని స్మరించుకుంటూ ఇలా రోగులకు పంపిణీ చేయడం హార్షించదగ్గ విషయం అన్నారు. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పులి చిన్న నర్సయ్య గౌడ్, గుండెబోయిన రవిగౌడ్ లు మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం అమరుల స్ఫూర్తితో పోరాటాలు ఉదతం చేస్తామని, ప్రభుత్వం ఇప్పటి కైనా గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లేదంటే కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో యుద్ధం తప్పదని అన్నారు. తక్షణమే సమస్య పరిష్కారం కొరకు ప్రభుత్వం స్పందించక పోతే సెప్టెంబర్ లో చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం చేస్తామని అన్నారు. తక్షణమే పెండింగ్ ఎక్స్ గ్రేషియాలు, సెప్టి మోకులు, ద్విచక్ర వాహనాలు ప్రతి గీత కార్మికునికి లక్ష రూపాయలు లోన్ ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీ లో రద్దు చేసిన సొసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేయాలనీ డిమాండ్ చేశారు. సమస్య ల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పంజాల ఉదయ్ గౌడ్,గడ్డం శ్రీధర్ గౌడ్,కారుపోతుల సత్యం గౌడ్,రాజు గౌడ్,గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు తో పాటు 15 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాలలో ఎమ్మెల్యే సీతక్క పర్యటన

నవతెలంగాణ-తాడ్వాయి



ఇటీవల విస్తతంగా కురిసిన భారీ వర్షాలకు జంపన్న వాగు అభివద్ధికి కొట్టుకపోయి, నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు బుధ వారం మండలం లోని వెంగలపూర్, కాల్వపల్లి, ఊరట్టం, మేడారం, గోనెపల్లి, గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టునగర్, పస్రా, నేతాజీనగర్, ఫ్రూట్ ఫారం గ్రామాలలో ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, అఖండ భారత యూత్ ఆర్గనైజేషన్, నిహారిక ఫౌండేషన్, హైదరాబాద్ ఐటీ ఉద్యోగుల సహాయ సహకారాలతో 500 కుటుం బాలకు నిత్యావసర సరుకులు, తార్పలిన్ పరదాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫాంహౌస్‌లో ఉంటు, కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు. భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షముగా కారకులయ్యారని మండిపడ్డారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపు తున్నాని, కానీ మీరు మాత్రం కనీసంగా వరదల గురించి మాట్లా డకుండా ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. వరదల్లో చిక్కుకుని మృతిచెందిన కుటుంబాలకు వెంటనే 5లక్షల రూపాయలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు లక్ష రూపాయల సహాయం, నీట మునిగిన ఇండ్లకు లక్ష రూపాయల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్న రైతు కుటుంబాలకు, ఎకరానికి 30,000 రూపాయల తక్షణ సహాయం అందించాలన్నారు. వరదల్లో మరణించిన మృతుల కుటంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్.సి. సెల్ జిల్లా దాసరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు మల్లయ్య, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, జిల్లా నాయకులు అర్రెం లచ్చు పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవంత్, నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
ప్రభుత్వ పరమైన పరిహారం
అందేలా చర్యలు తీసుకుంటాం
ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబా లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాల పల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో పర్యటిం చిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో కలిసి గ్రామంలో ఉన్న 320 కుటుంబాలకు కు టుంబానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మోరంచపల్లి గ్రామం ముంపునకు గురైందని, ఎన్డిఆర్ఎఫ్ బృందాల సహకారంతో గ్రామస్తులను రెండు పునరావాస కేంద్రాలకు తరలించామని, వరదలు తగ్గిన తర్వాత గ్రామంలో వరద నష్టం అంచనా వేసి ప్రతి ఇంటిని శుభ్రం చేసి, త్రాగునీరు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించామని అన్నారు. గ్రామంలోని రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేసామని, రవాణా పునరుద్ధరించామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో వరదల కారణంగా ప్రతి ఇంట్లోని ఆహార పదార్థాలు కొట్టుకుపోయిన నేపథ్యం లో ప్రతి ఇంటికి 25కిలోల బియ్యం,5 కిలోల పప్పు, నూనె ఇతర 15 రకాల నిత్యావసర వస్తువుల ఉచి తంగా పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆదే



శాల మేరకు గ్రామంలోని ప్రతి ఇంటికి పదివేల రూ పాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గ్రామం లో ఉన్న 320 కుటుంబాలకు మొత్తం 32 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ చేశామని కలెక్టర్ తెలి పారు. వరదల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల వివరాలు సేకరిం చామని, ప్రాణ నష్టం జరిగిన పశువుల వివరాలు సేకరించామని అన్నారు. త్వరలోనే పరిహారం అంది స్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ.. మొరంచపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అపో హలు సృష్టించే వారి మాటలు నమ్మొద్దని, మోరాం చపల్లె ప్రజలకి,రైతులకి అకాల భారీ వర్షాలతో జరిగిన పంట నష్టాలకు,ఆస్తి నష్టాలకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యంతో జరిగిన ఈ నష్టాన్ని ఎవరు కూడా ఊహించలేదని అన్నారు. వరదలపై రాజకీయం చేసే పలువురు పరిస్థితి చూస్తే సిగ్గేస్తుందని అన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకేనని తమపై నమ్మకంతో ఓటు వేసిన ప్రజలందరికీ ఎల్ల వేళలా అందుబాటులో ఉంటామన్నారు. తనవంతు సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ప్రతి కోణాన్ని రాజకీయంగా చూసే అలవాటు లేదన్నారు. మోరాంచపల్లె గ్రామంలో వర్షాలతో గ్రామం నీట మునిగిన విషయం తెలియగానే జిల్లా కలెక్టర్‌తో కలిసి మొదటి రోజు నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, సహాయక చర్యలు తీసుకున్నామని అన్నారు. నాడు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో ఫోన్లక ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడడానికి బోటు సహాయాలు, ఎన్‌డిఆర్ఎఫ్ సహాయాలు తీసుకొని వరదల్లో మునిగిన బాధితులను కాపాడడం జరిగిందని గుర్తు చేశారు. వరద ఉధతికి సర్వం కోల్పోయిన వారికి గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కూడా ప్రతి ఇంటికి 4000 రూపాయలు చొప్పున మొత్తం గ్రామంలో 11 లక్షల 60000 రూపాయల నగదును మా వంతు సహాయం అందించడం జరిగిందని మాతో పాటు మా కుటుంబ సభ్యులైన గండ్ర భూపాల్ రెడ్డి ,గండ్ర సత్యనారాయణ రెడ్డి, మిత్రులు ప్రీతి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం స్థానికంగా ఉన్న గ్రామ ప్రజలకు తమ వంతు సహకారాలు అందించామని గుర్తు చేశారు. అకాల వర్షాలతో జరిగిన వరద బీభత్సానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని కోరినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. నేడు జరిగే అసెంబ్లీలో భూపాలపల్లి జిల్లాలో జరిగిన నష్టంపై చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి డిపిఓ ఆశాలత, తాసిల్దార్ ఇక్బాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధైర్య సాహసాలకు చిరు సత్కారం

55మంది ప్రాణాలు కాపాడిన ములుగు
డీడీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందం
జిల్లా ఎస్పి గౌష్ ఆలం

నవతెలంగాణ - ములుగు

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు జిల్లా పోలీస్ విపత్తు ప్రతిస్పందన టీం ధైర్య సాహసాలకు గుర్తుగా జిల్లా ఎస్పి గౌస్ ఆలం చిరు సత్కారం (నగదు)అందించారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారికి జిల్లా ఎస్పీ నగదు ప్రోత్సాలను అందించారు. ములుగు జిల్లాలో అనూ హ్యంగా ఎన్నడు లేనంతగా ఒకే రోజులో భారి వర్షం కురవడంతో జంపన్న వాగు ఉదతంగా ప్రవ హించగా సమీపంలోని గ్రామాలు లోతట్టు ప్రాం తాలు ప్రమాదవ శాత్తు కొట్టుకపోయి భారి ప్రాణ నష్టం ఆస్థి నష్టం జరిగింది. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పి గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్ ములుగు జిల్లా విపత్తు ప్రతిష్పందన టీం, ఎన్డిఆర్ఎఫ్ టీం ను అప్ర



మత్తం చేయగా సంఘటన స్థలానికి చేరుకొని వర దలలో చిక్కుకొని కొట్టుకుపోతున్న ప్రజలను సురక్షి తంగా రక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ జిల్లా విపత్తు ప్రతిష్పందన టీం ను వర్షా కాలం అయినందున ముందస్తు చర్యలలో భాగంగా 20మంది కానిస్టేబుల్స్ 2 రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్స్‌తో ఉన్న టీంను తయారుచేయడం జరిగిందని తెలి పారు. ఎటువంటి విపత్తునైనా ఎదురుకునేలా జీహె చ్ఎంసీ, డిఆర్ఎఫ్ బృందంచే శిక్షణ ఇప్పించా మ న్నారు. ములుగు జిల్లాలో జంపన్న వాగు ఉధృ తికి ప్రభావితం అయిన కొండాయి, మేడారం, బూరు గ్గపేట, ఎలిశెట్టిపల్లి, చలపాక, గుండెంగ వాగు, గంట లకుంట గుత్తికొయా గుడాలలో పలు రెస్క్యూ ఆప రేషన్స్‌లో పాల్గొని 55మందిని వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించి, చని పోయిన 13మంది శవాలను గాలించి ఒడ్డుకు చేర్చారని సుమారుగా 15మంది గర్భిణీలను, వృద్ధులను,గుండె సంబంద వ్యాధివారిని, గొంతు ఇన్ఫెక్షన్, అనారోగ్యం గల పసి కందులను వారి తల్లి తండ్రులను వాగులు దాటించి ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిం చారని అన్నారు. జిల్లా పోలిస్ విపత్తు ప్రతి స్పందన బృందం ఎన్డిఆర్ఎఫ్‌బృందంతో కలిసి ఉత్తమ సేవలు అందించారాని అన్నారు. ప్రజలు వరద సంబవించే సూచన కనప డగానే దగ్గరలోని ఎత్తైన సురక్షత ప్రాంతానికి చేరుకొని పోలిసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వుడ్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్, జిల్లా విపత్తు ప్రతిస్పందన బందం పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి,రవాణాకు ఆటంకాలు లేకుండా చూడాలి

సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ శ్రీధర్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

వర్షాలు వల్ల బొగ్గు ఉత్పత్తి, రవాణా కు ఆటంకం కలగకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా ఏరియాల వారీగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బుధవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపించడానికి ఇంకా అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. ఆగస్టులో రోజుకు కనీసం 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని, రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని, అందుకు ప్రణాళికబద్ధంగా తగు చర్యలు చేపట్టాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. వర్షాల తీవ్రతలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిరాటంకంగా సాగేందుకు సింగరేణి నుంచి బొగ్గు



సరఫరా చేయటం కోసం కనీసం ఒక శాతం బొగ్గు అనగా ఐదు లక్షల టన్నుల బొగ్గును స్టాక్ గా ఉంచుకోవాలని ఆదే శించారు. ఏరియాల వారీగా అవసరమై ఉన్న కొత్త యంత్రా లను తక్షణమే సమకూర్చాలని, ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలని తక్షణమే పరిష్కరించాలని ఆయన డైరెక్టర్ లకు సూచిం చారు. అన్ని ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గను లకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులను ఇప్పటికే ఖరారు చేసి ఉంచామని, ఓవర్ బర్డెన్ తొలగింపునకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై చర్యలు తీసుకో వాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి కల్లా కనీసం 720 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులను కూడా సకాలంలో ప్రారంభించేందుకు చొరవ చూపాలని కోరారు. ఆయనతో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్.వి.కె. శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డిఎన్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు జక్కం రమేష్ (సీపీపీ), మల్లెల సుబ్బారావు (ఎంపీ), దేవేందర్ (మార్కెటింగ్), ఎల్వీ సూర్యనారాయణ (సీయంసీ), కొత్తగూడెం నుంచి కార్పొరేటర్ ఉన్నతాధికారులు అన్ని ఏరియా నుంచి ఏరియాలో జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

భూపాలపల్లి, ములుగు, జనగామ

గురువారం 03 ఆగస్టు 2023 | 2

దాతలు ఇచ్చినవి వినియోగించుకోవాలి

జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ -ఏటూరు నాగారం ఐటీడీఏ

దాతలు ఇచ్చిన ఏ వస్తువునైనా భద్రంగా ఇంటి అవసరాలకు ఉపయోగించుకోవాలని జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తెలిపారు. మండల కేంద్రంలో బుధ వారం స్థానికులైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ఐదు లక్షల 50 వేల విలువగల దుస్తులు, ఇంటి పై కప్పే విలువైన తాటి పత్రులను వరద బాధితుల కోసం తీసుకొచ్చారు. గిరిజన భవన్ లో పునరావాసం పొందిన 250 కు టుంబాలకు సరిపడా వస్తువులను తీసుకురాగా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఐటీడీఏ పీవో అంకిత్ లు వరద బాధితులకు వస్తువులను అందించారు. దాత లు ముందుకు వచ్చి అవసరమయ్యే వస్తువులను అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అనం తరం నాయకులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ నేను కూడా ఏటూరునాగారం నివాసి నేనని వరదలు వస్తే ఆ పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలుసు అన్నారు. ప్రతి సంవత్సరం వచ్చే వరదలకు చాలామంది ప్రజ లు పరిస్థితి గందరగోళంగా మారుతుందని తెలి పారు. కొండాయి గ్రామంలో వరదల్లో ఎనిమిది





మంది చనిపోవడం చాలా విషాదకరమని ఆ కుటుం బాలకు ఆ లోటును ఎవరు తీర్చలేరన్నారు. అలాంటి సమయంలో ఇండ్లు కూలిపోయి ఇంట్లో ఉన్న వస్తు వులు కొట్టుకుపోయి ఆ కుటుంబాలకు ఏం చేయాలో తెలియక సతమతమవుతుంటారన్నారు. బాధితులకు నా వంతు సహాయంగా కొన్ని వస్తువులను అందిం చాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఐటీ డీఏ ఏవో రఘు, గోవిందరావుపేట జడ్పీటీసీ హరి బాబు, మంగపేట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, కాకులమర్రి ప్రదీప్ రావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన కొం డాయి గ్రామ ప్రజలకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద అందించిన రూ.10000 వృథా చేయకుండా తక్షణ అవసరాల కోసం వినియోగించుకోవాలని జడ్పీ చైర్మన్ నాగజ్యోతి తెలిపారు. ట్రైబల్ సహాయ నిధి నుండి ప్రభుత్వం రూ.6. 20 లక్షలను విడుదల చేయగా ఐటీడీఏ పీవోఅంకిత్ ఆధ్వర్యంలో బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో 62 మంది వరద బాధితులకు అందించారు. మిగిలిన వారికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. అనుకోకుండా ఇలాంటి వరదలు వచ్చినప్పుడే వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ, ఐటిడిఏ పిఓ, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.



తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

నవతెలంగాణ-మహాదేవపూర్

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం అని సర్పంచ్ ఓడేటి పద్మ,అంగన్వాడి సూపర్వైజర్ రామదేవి అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మ పూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అన్నారు. అమ్మపాలు అమతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లి పాలు దోహదపడతాయని అన్నారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్ లావణ్య, శ్రీలత,ఏఎన్ఎం సిహెచ్ సుశీల, గర్భిణీలు, ఆయాలతోపాటు ఆశలు పాల్గొన్నారు

గణపురం : పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తాగించడం వల్ల తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని చెల్పూర్ వైద్యాధికారి డాక్టర్ గౌతం తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మారావుపేట ఆరోగ్య ఉప కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రి పాలు తాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి ఏఎన్ఎం కళావతి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎండి షేక్ మదర్

నవతెలంగాణ-గణపురం

గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎండి షేక్ మదార్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం గౌరవ అధ్యక్షులు మోరే రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా ఇంజపెల్లి కిరణ్, ఉపాధ్యక్షులుగా సామర్ల నరేష్, బానోతు హరి లాల్, కోశాధికారిగా అంకం రాజు లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మామిండ్ల మనోహర్ గౌడ్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, మార్క శేఖర్ గౌడ్, లావ్డియా వినోద్, మామిండ్ల సూర్యం గౌడ్, దామెర శెట్టి నరేష్, అరిగే జనార్ధన్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్తా : సిఎన్నార్

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని వళ్లెంకుంట,పివినగర్,కుంభంపల్లి,మల్లారం, చిన్నతూండ్ల, తాడిచెర్ల, రావులపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మానేరు,చిన్న వాగుల బ్యాక్ వాటర్ వరదల ముంపుతో కొట్టుకపోయిన పొలాలు, ఇసుక మెటలు, కొట్టుక పోయిన విద్యుత్ సామగ్రి, నీట మునిగిన ఇండ్ల బాధితుల పరిస్థితిని నివేదిక ద్వారా సీఎం కేసీఆర్,మంత్రి కేటిఆర్, జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకపోయి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందేలా తనవంతుగా కషి చేస్తానని కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారా యణరెడ్డి అన్నారు. బుధవారం తన అనుచరులతో కలిసి వళ్లెంకుంట,పివినగర్ గ్రామాల్లో ఇసుక మేటలు పెట్టిన పొలాలను,కొట్టుకపోయిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ పార్మర్లను పరిశీలించారు. వారం రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాల కారణంగా మానేరు ప్రాంతాల్లో ఉన్న రైతులకు భారీగా నష్టం జరిగిందని అన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

ఎస్సైకిటింబర్ డిపో నిర్వాహకుల సన్మానం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన టింబర్ డిపో నిర్వాహకులు రాచమడుగు లక్ష్మణరావు తిరుపతిరావు గట్టు లక్ష్మణులు ఎస్సై సాంబమూర్తిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు.

వరద బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవాలి

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

వరద ప్రభావిత ప్రజానీకాన్ని, వ్యవసాయ భూములు పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో నష్టపోయిన తాడ్వాయి మండలంలోని మేడారం రెడ్డిగూడెం ఊరట్టం తదితర గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించి బాధితుల గోడు విన్నారు. వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు. పంట పొలాలలో ఇసుక మేటలు వేయడంతో పాటు జంపన్న వాగు తీరం వెంబటి వ్యవసాయ భూములు కోతకు గురి కావడాన్ని పరిశీలించారు. వందలాది ఎకరాలు పచ్చని పంట పొలాలు సాగుకి పనికి రాకుండా పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సాగుకి పనికి వచ్చే వ్యవసాయ భూములలో స్వల్పకాలిక వరి వంగడాలని మాత్రమే సాగు చేసుకోవాలని సూచించారు. గృహ, విద్యుత్ సరఫరా ఇప్పటికే ప్రారంభించారని కానీ వ్యవసాయ విద్యుత్తు సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో సమర్థవంతంగా సేవలందించిన వారందరిని అభినందించారు. సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మృతిచెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 25లక్షల ఎక్స్ గ్రేసియ ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు.

వెంకటాపురానికి నూతన అంబులెన్స్‌లు

నవతెలంగాణ-వెంకటాపురం

తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన నూతన 108,102 వాహనాలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. బుధవారం ఆ వాహనాలను ప్రభుత్వ వైద్యాధికారి శ్రేష్ఠ ప్రారంభించారు. వాహనాలు సమకూర్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ములుగు జిల్లా ఇన్చార్జి నరేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 పైలెట్ రాధస్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ సుకుమార్ మండల ప్రధాన వైద్యాధికారి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలు వర్షాకాలంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బుస్సాపురం గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ఎంతో దూరం నుండి సిబ్బంది మందులు తీసుకొని వచ్చి వైద్య శిబిరాన్ని నిర్వ హిస్తున్న క్రమంలో గ్రామంలోని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య సిబ్బం దికి వివరించి పరిష్కారం పొందాలన్నారు. ఎప్పుడైనా ఆరోగ్య సంబంధ సమ స్యలు ఏర్పడితే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో 73 మందిని పరీక్షించగా వీరులు ఇద్దరు జ్వర బాధితులు కాగా ఇతర చిన్న చిన్న సమస్యలు ఉన్నవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సురేష్ బాబు హెల్త్ అసిస్టెంట్ కష్ణయ్య వెంకట నరసమ్మ ఆశ కార్యకర్తలు రజిత సరిత పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన తాసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల తాసిల్దార్ మాధవి హనుమకొండ జిల్లాకు బదిలీ కావడంతో బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పదవి కాలంలోఉద్యోగ రీత్యా ఏమైనా అంటే మనసులో పెట్టుకోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ఆర్ఐ ఎండి అంకుష్ సూపరింటెండెంట్ సౌభాగ్యవతి జూనియర్ అసిస్టెంట్ రఘు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కమ్యూనిటీ అండ్ కాంటాక్ట్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్ఐ భవాని సెన్ సీన్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ బృందాలతో కలిసి బూరుగు గూడెం గ్రామంలో బుధవారం కమ్యూనిటీ అండ్ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. మావోయిస్టుల న్యూ యాక్షన్ టీం గురించి వివరించారు. వారి గురించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి తెలుపాలని కోరారు. ఎవరైనా అసాంఘిక శక్తులకు సహకరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుండ్ల వాగు, కొండాయి, దొడ్ల గ్రామాలను సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ - ములుగు



జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలతో నష్టపోయిన గోవిందరావు పేట మండలంలోని పస్రా పీఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని గుండ్ల వాగు వద్ద దెబ్బ తిన్న జాతీయ రహదారి, ఏటూరునాగారం మండలం లోని దొడ్ల బ్రిడ్జిని, కొండాయి గ్రామాన్ని కేంద్ర బృందం బుధవారం సందర్శించారు. ఎన్డిఎంఏ జాయింట్ సెక్రెటరీ కునాల్ సత్యార్థి (టీం లీడర్), డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూను స్వామి, హైదరాబాద్ ఎన్ ఆర్ ఎస్సి డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్య పాండే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, దెబ్బతిన్న ఇళ్లు, రహదారులతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు పర్యటించారు. ఏడుగురు సభ్యుల అంతర్ మంత్రిత్వ శాఖ కేంద్ర బృందం రాష్ట్ర పరిపాలన ద్వారా జరిగిన నష్టాలు, సహాయక చర్యలను అక్కడికక్కడే సవివరంగా అంచనా వేయడానికి, వరదల నేపథ్యంలో అదనపు కేంద్ర సహాయాన్ని ఆమోదించడానికి తుది సిఫారసు చేయడానికి పర్యటిస్తున్నది.కేంద్ర బృందం కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ అనంతరం ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల గ్రామం వద్ద రోడ్డు కనెక్టివిటీ కట్ ఐన బిడ్జనీ పరిశీలించి బోట్లో ఒడ్డుకు చేరి అక్కడ నుండి ట్రాక్టర్ లో మాల్యల ద్వారా కొండాయి గ్రామంనకు చేరుకొని ఆక్కడ భారీ వర్షాల కారణంగా వరదకు దెబ్బ తిన్న రోడ్లను, ఇండ్లను రాత్రి వరకు పరిశీలించారు. ఎస్పీ గౌస్ ఆలం, ఐటిడిఏ పీఓ అంకిత్, గ్రామ సర్పంచ్ కేంద్ర బృందం నకు వివరాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డులు పంచిన జర్నలిస్టులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని టియూడబ్ల్యూజె (ఐజేయు) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆదేశాలు మేరకు బుధ వారం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డులు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. తొమ్మిది ఏళ్లుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటా యించడంలో నిర్లక్ష్యం వహించడం సరైనది కాదాన్నారు.జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు జిల్లాలో, మండలాలలో పని చేస్తున్న జర్నలిస్టులకు మండలాలలో ఇండ్ల స్థలాలు కేటాయించి, గహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పని చేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి, రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ వైద్యశా లలో హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాల న్నారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి అన్ని హామీలు అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, ప్రభుత్వం ఏర్పడటంలో బాధ్యులమైన జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర, జిల్లా,మండలాల వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టామని అన్నారు. అయిన ప్రభుత్వంలో చలనం లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్, ఇసి మెంబర్ చొప్పరి రాజు,మండల ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, రాగం కుమార్, చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు భరోసా ఇవ్వడంలో విఫలం : టీడీపీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండలం మొరంచపల్లి వరద బాధితులకు భరోసా ఇవ్వడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అన్నారు బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ భూపాలపల్లి నియో జకవర్గం భూపాలపల్లి మండలం మొరంచపల్లి గ్రామంలో వరద బాధితులకు నిత్యవసర వస్తువుల, దుప్పట్లు, మతిచెందిన కుటుంబ సభ్యులకు పదివేల రూ పాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణ భరోసా కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ఇప్పటికి కూడా 300 కుటుంబాలు ఉన్న మొరంచపల్లి లో రాష్ట్ర ముఖ్యమంత్రి గాని, మంత్రి గాని స్పందించకపోవడం దురదష్టకరమని, బాధాకరమన్నారు. నష్టాన్ని సర్వే చేయించి, ఆ నష్టాన్ని పూర్తిస్థాయిలో పూడ్చి, బ్యాంక్ ద్వారా స్పెషల్ ప్యాకేజ్ అందించాలన్నారు. పూర్తి స్థాయిలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు పక్క ఇండ్లు నిర్మించాలని, మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రాతినిధ్యం వహి స్తున్న ప్రజాప్రతి నిధులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రభుత్వంపై పోరాటం చేయాలని, ప్రజలు గమని స్తున్నారని లేకపోతే తప్పకుండా బుద్ధి చెప్తారని విమర్శించారు. రాష్ట్ర బందం జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుల బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్, జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్యనపల్లి విద్యాసాగర్ రావు. నియోజకవర్గ ఇన్చార్జి మొక్కిరాల జానార్ధన్, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇన్చార్జిలు యం. డీ. రహీమ్, చాడా మరియ, పుట్ట రజినీకాంత్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు ముంజ వెంకట్రాజ్యం, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ఆబిబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమ బాట పట్టాలి

భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్ యాదవ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రిజర్వేషన్ల సాధన కోసం యాదవులం దరూ ఉద్యమ బాట పట్టాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ భవనంలో యాదవుల ఆత్మగౌరవం అభివద్ధి అధికారం రిజ ర్వేషన్లపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత యా దవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్ హాజరై మాట్లాడారు. పదివేల కోట్లతో యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కులగలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు ఇవ్వాలని కోరారు. ప్రతి నియో జకవర్గానికి ఒక యాదవ హాస్టల్ నిర్మించాల న్నారు. గొర్ల కాపరులకు సంబం ధించిన 559, 1016 జీవోలను అమలు చేసి గొర్లకు ఇన్సూరెన్స్, గొర్ల కాప రులకు ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించాలని, యాదవులకు 1970 వరకు అమలులో ఉన్న ఎస్ఎన్టి (సెమీ నోమాడిక్ ట్రైబ్) రిజర్వేషన్ పునరుద్ధరిం చాలన్నారు. ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టో చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జి జితేందర్ యాదవ్, చేపూరి ఓదేలు యాదవ్, పెంట రవి యాదవ్, ఒడ్డాల తిరుపతి యాదవ్, గాలి సుధాకర్ యాదవ్, అంబటి అశోక్ యాదవ్, కాసం ఓదెలు యాదవ్, మర్రి నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వంతెన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రాఘవపట్నం పంచా యతీ పరిధి వరదల వల్ల దెబ్బతిన్న వంతెనను సమీప ప్రాంతాలను బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్థానిక ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ అల్లం రాజకుమార్ లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా రహదారి మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారని స్థానికులు అన్నారు. రాఘవపట్నం



గ్రామం నుండి మేడారం వెళ్లే రహదారికి కలిసే మార్గం మధ్యంలో వంతెన ప్రాంతంలో లోతైన గొయ్యి ఏర్పడింది ఆ ప్రాంతంలో అనేక ఎకరాలు ఇసుక మేటలు పెట్టాయని గ్రామస్తులు అధికారులకు వివరించారు.

వరద బాధితులను ఆదుకుంటాం : తాసిల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ- తాడ్వాయి



ఇటీవల విస్తీర్ణంగా కురిసిన వర్షాలకు మండలంలో జంపన్న వాగు వరద ప్రవాహానికి తీవ్రంగా నష్టపోయిన మేడారం, నార్లాపూర్, ఊరట్టం, కన్నెపెల్లి, కాల్వపెల్లి, కొత్తూరు గ్రామాలలో నష్టపరిహారం ఎంత జరిగింది? ఏమేమి వరదలో కొట్టుకుపోయాయి అనే స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారుల బృందం బుధవారం ముమ్మరంగా కొనసాగింది. ఐదు బృందాలుగా ఏర్పడి జంపన్న వాగు పరిసర ప్రాంతాల గల గ్రామాలను సర్వే నిర్వహిస్తు న్నారు. వరద వృద్ధికి ప్రాణ నష్టం మూగజీవాలు ఆస్తి ఇల్లు తదితర అంశాలపై సర్వేలు నిర్వహి స్తున్నారు. మేడారం లో స్థానిక సర్పంచ్ చిడం బాబురావు తో కలిసి ఇల్లు, ఇల్లు తిరిగి సర్వే నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కో ఇంట్లో ఏ రకమైన నష్టం జరిగింది, ఆస్తి ఎంత జరిగింది, పశువులు ఏమైనా మతి చెందాయా ఎంత ఖరీదైన పశువులు మతి చెందాయి ఎన్నిండ్లు కూలిపోయాయి అంశాలపై పూర్తి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. అదేవిధంగా మండలంలో మిగతా గ్రామ పంచాయతీలో కూడా పంచాయతీ కార్యదర్శులు, అక్కడి గ్రామాల సర్పంచులతో, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్వే అనంతరం పూర్తి అంచనా నివేదిక విలువ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి అందిస్తామన్నారు. ప్రభుత్వం నుండి సహాయం రాగానే వరద బాధితులందరినీ ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీ ఓ శ్రీధర్, ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్ బారిన పడొద్దు : సూపర్వైజర్ మమత

నవతెలంగాణ -మహాముత్తారం



పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని తద్వారా రొమ్ము క్యాన్సర్ రాదని మహ ముత్తారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మమతా అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో మండలంలోని యమున్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలోతల్లిపాల వారో త్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగస్తులైన తల్లిదండ్రులు తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరించేద్దాం, ఆరోగ్య కేంద్రాలు మరియు పనిచేసే ప్రదేశాలలో మహిళ ఉద్యోగులకు సహకరించాలని అవగాహన కల్పించడం జరిగింది. పుట్టిన వెంటనే తల్లి బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడం వలన తల్లులకు రూము క్యాన్సర్ రాదని ఇతర ప్ర యోజనాలు గురించి వివరించారు. కిశోరామతం కొత్త ఫుడ్ పిండిని చేసి వారికి ఎలా ఉప యోగించుకోవాలో తెలియజేయడం జరిగింది. అనంతరం శ్రీమంతులు, అన్న ప్రసన్నం, చేసి గర్భిణులకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ ఎండి నజీర్ ఖాన్, టీచర్ తిరుపతి, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హోంగార్డులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలోని హోంగార్డులు ఉద్యోగాలను పర్మినెంట్ చేసే విధంగా అసెంబ్లీలో మాట్లాడాలంటూ ఏజెన్సీ ప్రాంత హోంగార్డులు స్థానిక శాసన సభ్యురాలు సీతక్క కు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరి చేస్తూ జీవనం గడుపుతున్నామని, ఉద్యోగ భద్రత లేక నానా ఇబ్బందులు పడుతున్నామని బుధవారం రోజున హోంగార్డులు సీతక్కతో మొరపెట్టుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని విధులు నిర్వహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని హోంగార్డులు ఎమ్మెల్యే సీతక్కకు చెబుతూ వాపోయారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో హోంగార్డులందరినీ కానిస్టేబుల్ గా ప్రమోట్ చేస్తానంటూ కేసీఆర్ మాట ఇచ్చారని, 2019 అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలోని హోంగార్డులకు పర్మినెంట్ చేస్తానని మరొకసారి ప్రకటించి ఫైలు పెండింగ్లో ఉంచడం బాధాకరంగా ఉందని అన్నారు. హోంగార్డులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించే విషయమై తమ పక్షాన గల మెత్తని సీతక్కను కోరారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 18 వేల హోంగార్డుల కుటుంబాల తరపున మాట్లాడి మా కుటుంబాలలో వెలుగును నింపాలని కోరారు. ఉద్యోగ భద్రత లేక చాలీచాలి వేతనాలతో కుటుంబ పోషణ సరిగా చేయలేక నానా ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హోంగార్డులపై సవతి తల్లి ప్రేమను వీడి తమకు న్యాయం చేయాలంటూ కోరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మీ సమస్యను తప్పకుండా ప్రభుత్వం దష్టి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంత హోంగార్డులు కోయిల జితేందర్ బాబు, నూనె అశోక్, వత్తి నర్సింగారావు, నన్నే రాజు, గన్నేరుల కష్ణయ్య, బూజగుంట్ల పైడి, బోడ రవి, సముద్రాల రమేష్, ఎస్డి అఖిల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జిఎస్సార్

నవతెలంగాణ-టేకుమట్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన మండలంలోని పెద్దంపల్లి, సుబ్బక్క పల్లి గ్రామాల్లోని బాధితులకు బుధవారం టిపిసిసి సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలతో నష్టపోయిన రైతులకు ప్రభు త్వం ఒక్కొక్కరికి 2 లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వరదలతో నష్టపోయిన ప్రజలను సింగరేణి, జెన్కో నిధులు, విపత్తు నిధులతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి 50 వేలు మృతుల కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదం కొమురయ్య ఉపాధ్యక్షుడు ఆడెపు సంపత్, మండల నాయకులు మోతే రాజమౌళి, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి , యువజన కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కోలుగూరి అనిల్, పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బాలికల ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశా లలో బుధవారం ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కోర్సు డైరెక్టర్ గొంది దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దివాకర్ మాట్లాడుతూ తెలుగు ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులపై విషయ అవగాహన కొరకై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో సబ్జెక్టుకు రెండు రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు ఈ కార్యక్రమం నిర్వహణ ఉంటుందని అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ కె రాజేశ్వరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండి ఖలీల్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్యన్ తొలి మెట్టు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. తెలుగు రిసోర్స్ పర్సన్ డి. దిలీప్ కుమార్, వీ. దిలీప్, డిఆర్పి ఎల్ రమేష్, కే శ్రీరంగం ఎంఆర్పి సిబ్బంది విష్ణు, చందు, బిక్షపతి, ఉపాయన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకే తొలిమెట్టు

జడ్పీటీసీ పాయం రమణ

నవతెలంగాణ-వెంకటాపురం

విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ఏర్పాటు చేసిందని జడ్పీటీసీ పాయం రమణ పేర్కొన్నారు.బుధవారం స్థానిక చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో తొలిమెట్టు శిక్షణా తరగతులు కార్యక్ మాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లోముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ మాట్లాడారు.అనంతరం నోడల్ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ ..విద్యార్థి దశలో విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించేందుకు కషిచేయాలని అన్నారు. విద్యార్థులకు అవసరం అయిన అన్ని అంశాలు ఈ శిక్షణా తరగతుల ల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ శిక్షణా తరగ తుల్లో కంప్లెక్స్ ప్రదనోపాధ్యాయురాలు సుజాత, బాబురావు, తెలుగు,లెక్కలు,ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ గారామారావు, సూర్యనారాయణ , లక్ష్మయ్య , నాగరాజు , రమేష్ ,సురేష్ లు వివరించారు. ఒండు రోజులు తెలుగు, రెండు రోజులు గణితము ,రెండు రోజులు ఆంగ్లము లో శిక్షణ ను అందిస్తారు. ఎనిమిది రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయి.

పిల్లలంతా బడిలో ఉండాలి

నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రండి ఎస్సై ఆర్ అశోక్

నవతెలంగాణ-వెంకటాపురం

14 సంవత్సరాలలోపు పిల్లలంతా పనిలో కాకుండా, బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై ఆర్.అశోక్ తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొండాపురం లో గిరిజనులతో ముచ్చటించారు. వారి సమస్యలను నేరుగా అడిగితెలుసుకున్నారు. పిల్లలం దరూ బడులోకి వెళ్లేలా చూసే బాధ్యత తల్లిదండ్రుల దే అన్నారు. చట్ట పరమైన సమస్యలు ఉంటే నేరుగా పోలీస్టేషన్ కు వచ్చి ఫిర్యాదులు చేసుకోవచ్చు అన్నారు.మధ్యవర్తుల ను ఆశ్రయించే అవసరమే లేదన్నారు. గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే పోలీసు లకు సమాచారం అందించాలని సూచిం చారు. పోలీసుల ఫోన్ నెంబర్లు గ్రామస్థులకు అందజేశారు. సమాచారాన్ని ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతా మన్నారు. మావోయిస్టు వారోత్సవాలలో భాగంగా ఎవరైనా ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీకి సహకరించినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అర్హులందరికీ 'ఇండ్లు' మంజూరు చేయాలి

జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ - ములుగు

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములు వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ బుదవారం ఆర్డీవో సత్యపాల్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ముంజలు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ పూర్తయిన డబుల్ బెడ్ రూములు 35 ఇండ్లను వెంటనే అర్హుల జాబితా తయారుచేసి అర్హులకు ఇవ్వాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూములు కడుతున్నారని వాటిని ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రత్న, గద్దల లక్ష్మి, ఝాన్సీ, షమీనా, రాధా తదితరులు పాల్గొన్నారు.

కాటారం ఎస్సై అభినవ్‌ను కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు

నవతెలంగాణ - కాటారం

కాటారం ఎస్సై గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అభినవ్ ని కాటారం మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా ఎమ్మార్పిఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి పూల బొకేని అందజేసి శాలువాతో సత్కరించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించి పరిష్కారానికి కషి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేష్, మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల చంద్రయ్య, సీనియర్ నాయకులు బొడ్డు ఆశయ్య, వావిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్



నవతెలంగాణ-హస్మకొండ / కాజీపేట

వరంగల్ మహానగరపాలక సంస్థ కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకొనున్న గొడిశాల రవీందర్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిప్యూటీ కమిషనర్ కుశుభాకాంక్షలు తెలిపారు. గొడిశాల రవీందర్ గతంలో నూతనంగా ఏర్పడిన వర్ధన్నపేట పురపాలక సంఘం కమిషనర్‌గా నాలుగున్నరేళ్ల పనిచేసి కాజీపేట సర్కిల్‌కు బదిలీపై వచ్చారు.

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారప్ప పేట గ్రామానికి చెందిన మామిడి రాకేష్ (27) పెళ్లి కావడం లేదని మనస్థాపనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినది. మామిడి జనార్ధన్ మతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు డిగ్రీ వరకు చదువుకున్న నా కుమారుడు ప్రస్తుతం పెయింటింగ్ పనులు చేస్తుండడంతో పెళ్లి సంబంధాలు రావడం లేదని మనస్థాపానికి గురై మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి బయటకు వచ్చి పక్క ఇంట్లో ఉన్న జన్ను విజయ్ నీ పిలవడంతో అతను పురుగుల మందు తాగాడని గమనించి వెంటనే ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి జనార్ధన్ ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నగేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తొలిమెట్టుతో నాణ్యమైన విద్య



నవతెలంగాణ-రాయపర్తి

ప్రాథమిక దశలోని విద్యార్థుల విద్య సామర్థ్యాలను సాధించగలిగినప్పుడే నాణ్యమైన విద్య సాకారమవుతుంది వరంగల్ డీఈఓ వాసంతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తొలిమెట్టు శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా డీఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగాహారం లెక్కలు చేసేలా ఉపాధ్యాయులు నేర్పించాలి అన్నారు. ఉపాధ్యాయులు మూస పద్ధతిన కాకుండా పాఠ్య ప్రణాళికలు తయారు చేసి బోధన ఉపకరణాలతో బోధించడం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులువుగా అర్థం చేసుకునే అవకాశం ఉంది అన్నారు. విద్యార్థుల విద్య ప్రమాణాలను పెంచేవిధంగా బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి జిసిడిఓ ఫ్లోరెన్స్, డీసీఇబీ సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి నోముల రంగయ్య, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఆనందం, ఇంచార్జ్ హెచ్ఎం రావుల భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా బీమా జీవితాలకు భరోసా

వరంగల్ డివిజన్ సూపరింటెండ్ నరసింహస్వామి



నవతెలంగాణ-సంగెం

గ్రామాలలో పోస్ట్ ఆఫీస్ ద్వారా లభించే గ్రామీణ తపాలా బీమా కుటుంబాలకు ధీమాగా, కుటుంబ సభ్యులకు భరోసాగా నిలుస్తుందని వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండ్ నరసింహస్వామి అన్నారు. బుధవారం మండలంలోని కాట్రాపల్లిలో సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు రూ.10లక్షల బీమాచెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా బీమా బాధిత కుటుంబ సభ్యులకు భరోసాగా నిలుస్తుందని, బీమా చేయడం వల్ల వ్యక్తులు లేనప్పటికీ కుటుంబ సభ్యులు ధీమాగా ఉండవచ్చని అన్నారు. సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ తపాలా శాఖ సర్కిల్ మేనేజర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పోస్ట్ మాస్టర్ గోగుల రాజేందర్ రెడ్డి ప్రతి ఇంటికి సేవింగ్స్ ఖాతాతో పాటుగా తపాలా బీమాను చేయించారని వారికి గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టాటా ఇన్సూరెన్స్ మేనేజర్ వీరేంద్ర, ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణ భాస్కర్ రెడ్డి, పోస్ట్‌మాస్టర్ గోగుల రాజేందర్‌రెడ్డి, వివిధ తపాలా కార్యాలయ అధికారులు సైదానాయక్, సుమన్‌గౌడ్, రమేష్, అరుణ్, శ్రీనివాస్, పోశాల వీరస్వామి, రాజురెడ్డి, మనెమ్మ రామచంద్రారెడ్డి,కో ఆప్షన్ సభ్యు డు చోల్లేటి ప్రతాపరెడ్డి, జగన్,సమ్మిరెడ్డి,రాజిరెడ్డి, రంగారెడ్డి,భరత్ రెడ్డి, శ్రీనులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం సీపీఐ విరాళాల సేకరణ



నవతెలంగాణ-హనుమకొండ

మోరంచపల్లి, కొండాయి ముంపు గ్రామ వరద బాధితులను ఆదుకోవాలని బుధవారం హనుమకొండ చౌరస్తాలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆర్థికంగా, వస్తు రూపేణ విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ఇటీవల భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా ముంపు వల్ల జనజీవనం అస్తవ్యస్తమైందని, దాదాపు 41మంది వరదల్లో కొట్టుకపోయి చనిపోవడం, మోరంచపల్లి, కొండాయి గ్రామాలు పూర్తిగా మునిగిపోవడం వల్ల కోట్లాది రూపాయల నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆర్థికంగా వెంటనే ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.5వేల కోట్లు ఈ రాష్ట్రానికి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ,నాయకులు మాలోతు శంకర్ నాయక్, రొంటాల దేవా,మంచాల రమాదేవి, జక్కు రాజు గౌడ్, రాసమల్ల కుమార్, లక్కవతి లక్ష్మి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి ఎమ్మెల్సీ పల్లా కృషి

అభివృద్ధి పనులు చూడలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు

ఎంఎస్ భవన నిర్మాణానికి జెడ్పీటీసీ సరితారెడ్డి భూమి పూజ



నవతెలంగాణ-వేలేరు

మండల అభివృద్ధికి రైతు బంధు రాష్ట్ర సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికృషి చేస్తున్నారని, మండలంలో చేపడుతున్న అభివద్ధి పనులు కాంగ్రెస్, బిజెపి నాయకుల కళ్ళకు కనిపిస్తా లేవా అని జెడ్పిటిసి చాడ సరితరెడ్డి అన్నారు. వేలేరు మండల కేంద్రంలో మండల సమాఖ్య మహిళ భవన నిర్మాణానికి బుధవారం జెడ్పీటీసీ చాడ సరితరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవ రెడ్డి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి చాడ సరితా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన సిడిఎఫ్ నిధుల నుండి రూ.20 లక్షలు మహిళా భవనం నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. నిర్మాణానికి అయ్యే అదనపు ఖర్చులు సైతం తానే మంజూరు చేస్తానని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అనంతరం వేలేరు మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ-2 ఐత్తుల జ్యోతి భర్త నిరంజన్ ఇటీవల మరణించగా వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, కో-ఆప్షన్ సభ్యులు జానీ, ఎంపీటీసీలు ఇట్టబోయిన సంధ్య, బాలే వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సమ్మయ్య ,ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఏ ఈ శ్రీవాణి పవిత్ర, ఏపీఎం జయసుధ, ఏపీవో విజయ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోమల, నాయకులు విజేందర్ రెడ్డి, జోగు ప్రసాద్, బైరి శ్రీనివాస్, దండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఆర్ఏఎస్ విద్యార్థి ఐఐటీకి ఎంపిక



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల కళాశాల విద్యార్థిని డి.వాణిశ్రీ ఐఐటీ సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ చింత రవీందర్ తెలిపారు. నెక్కొండ గురుకుల కళాశాలలో ఎంపీసీ విభాగంలో 976 మార్కులు సాధించిన విద్యార్థిని డి.వాణిశ్రీ ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ సంస్థ హిమాచల్ ప్రదేశ్‌లో సీటు సంపాదించి విజయకేతనం ఎగురవేసిందన్నారు. ఐఐటీ సీటు సాధించిన వాణిశ్రీ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ చింత రవీందర్, కళాశాల అధ్యాపకులు, వి. ప్రగతిలు విద్యార్థినిని అభినందించారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జంగా దంపతులు

నవతెలంగాణ-కాజీపేట

ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి సుజాత దంపతుల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని వారు బుధవారం భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పూజార్ల ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం నాయకులు పుష్పగుచ్చాలు అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రమా రవీందర్ యాదవ్,విజయ శ్రీ రజలి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రైతు వేదికలా..? అధికార పార్టీ కార్యాలయాలా..?

కాంట్రాక్టర్లకు పీఆర్ అధికారులు ఎందుకు కొమ్ముకాస్తున్నారు ?

మిషన్ భగీరథ నీళ్లు ఎందుకు అందడం లేదు

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశంలో నిలదీత



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రజల సొమ్ముతో నిర్మించిన రైతువేదికలలో బీఆర్ఎస్ పార్టీ మీటింగులు ఎలా పెట్టుకుంటారని అవి రైతు వేదికలా ? లేక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలా ? అంటూ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ అధికారులను నిలదీశారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్క సుమలత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభం కావడంతోనే జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ అధికారుల పై ప్రశ్నల వర్షం కురిపిస్తూ నిలదీశారు. సమాధానం చెప్పలేక అధికారులు నీళ్లనమిలారు. ఉపాధిహామీలో వేస్తున్న సీసీరోడ్లు, డ్రైనేజీలలో కాంట్రాక్టర్లు ఇసుకకు బదులు డస్ట్‌వేసి నాసిరకం పనులు చేస్తున్నారని పలుమార్లు ముందే హెచ్చరించినా కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పీఆర్ ఏఈ లతను నిలదీశారు. ఆత్మకూరు పెద్ద చెరువు నుండి ఊరు చివరి వరకు వేసిన ఊరు మధ్య కాలువను పలుమార్లు పరిశీలించి నాణ్యత లేదని ముందే హెచ్చరించినా కూడా పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే వేసిన మూడు నాళ్లకే డ్రైనేజీ కూలిపోయిందని మండిపడ్డారు. కాంట్రాక్టర్ ఓదెల రమేష్ కు బిల్లులు చెల్లించ వద్దంటూ కమలాపురం రమేష్ అధికారులను హెచ్చరించారు. ఇరిగేషన్ అధికారులు మట్టిమాఫియాతో కుమ్మక్కై చెరువులను దోచుకుంటున్నా కూడా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.

ఆత్మకూర్ మండల కేంద్రంలో మండల సమైక్య భవనం గత ప్రభుత్వంలో నిర్మాణం చేస్తే పాత భవనానికి రంగులు వేసి శిలాఫలకం పెట్టి మళ్లీ శంకుస్థాపన ఎలా చేస్తారని ప్రశ్నించారు ? జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేయాలని సభ సభ్యులను పట్టుబట్టారు. ఎంపీపీ మార్క సుమలత మాట్లాడుతూ ఎందుకు మిషన్ భగీరథ నీళ్లు అన్ని గ్రామాలలో అందుతలేవని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ కుమార్ ను ప్రశ్నించారు. ప్రభుత్వాలక్ష్యాన్ని అధికారులు నీరుకారుస్తున్నారని ప్రజలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించకుంటే చర్యలు తప్పవని ఎంపీపీ హెచ్చరించారు.హార్టికల్చర్ అధికారి మాట్లాడుతూ ఆత్మకూర్ మండలంలోని పెద్దాపురం, అక్కంపేట, చౌళ్లపల్లి,అగ్రంపహాడ్ 138 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగవుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందన్నారు.

మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన మాట్లాడుతూ మండల ప్రజలు విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరికి ఏ అవసరం వచ్చిన సమాచారం ఇస్తే వైద్య సేవలు అందిస్తామన్నారు. అంగన్వాడీల సెంటర్లో అరకొర వసతులు ఉన్నాయని పౌష్టికాహారం సరిగాఅందడం లేదని సర్వసభ్యసభ సభ్యులు ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ట్రాన్స్కో ఏఈ రవికుమార్, ఎంపీఓ చేతన్‌రెడ్డి, ఏటీఎం లలితాదేవి,అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, సర్పంచులు కంచ రవికుమార్,మచ్చిక యాదగిరి గౌడ్, మనోహర్, బలరాం, ఎంపిటిసి పోగుల ఇందిరా రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాదే : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం 19వ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్‌లో ముంపు బాధితులకు ఎన్ఎన్ ట్రస్టు తరపున ఎమ్మెల్యే నరేందర్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని తాను అండగాఉంటానని భరోసా కల్పించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీట మునిగిన లోతట్టు ప్రాంత వాసులను ఆదుకోవాలని ఉద్దేశంతో నియోజకవర్గ వ్యాప్తంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లుఓని స్వర్ణలతభాస్కర్, వస్కుల బాబు, డివిజన్ అధ్యక్షుడు ఉమేందర్, నాయకులు రవి, పల్లకొండ హరి కుమార్, చింత ప్రభాకర్, చింత రాజు, బుర్రి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంగా రాఘవరెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-ధర్మసాగర్

జంగా రాఘవరెడ్డి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. బుధవారం టేకులగూడెం గ్రామంలోని తన గెస్ట్ హౌస్ తోటలో కాంగ్రెస్ కార్యకర్తల, అభిమానుల, నవతెలంగాణ బంద సభ్యుల మధ్యన ఘనంగా ఆయన వివాహ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని అధ్యక్ష, కార్యదర్శులు, డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు కార్పొరేటర్లు, 'నవతెలంగాణ' బృందాల మధ్య పుష్పగుచ్చాలతో శాలువాలతో జంగా సుజాత రాఘవరెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి ఇరువురు భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీవెనలు పొందారు. కార్యక్రమంలో 'నవతెలంగాణ' హనుమకొండ జిల్లా ఇంచార్జ్ సదిరం ప్రశాంత్ కుమార్, రిపోర్టర్లు రమేష్, దామెర వెంకటేష్, బస్కేఅచ్యుత్, శ్యాంసుందర్, మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, నాయకులు కొట్టే చార్లెస్, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, వివిధ వ్యాపారవేత్తలు, అభిమానులు, వరంగల్ పశ్చిమ మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని ఖిలావరంగల్ మండలం శంభునిపేట ప్రభుత్వ పాఠశాల 1994-95 పదవతరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు దూపకుంట రోడ్డులోని నందీశ్వరగార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం అప్పటి తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో పూర్వవిద్యార్థులు కార్యక్రమంలో సంతోషంగా పాల్గొన్నారు. తమకు విద్యాబుద్ధులను నేర్పి ప్రయోజకులను చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వేముల నాగేందర్, కత్తెరపల్లి కిరణ్, కత్తెరపల్లి వేణు, విలాసాగరం శ్రీనివాస్, ఆవునూరి కుమారస్వామి, బాసాని శ్రవణ్, బైరి ఈశ్వర్, గుండు శ్రీధర్, రాగి శ్రీధర్, కమలాకర్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ ....

తాము చదివిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తమవంతుగా 1994-95 పదవతరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు పాఠశాలకు రూ.13,500ల మైక్ సైట్‌ను హెచ్ఎం శారాదాబాయికి బుధవారం అందజేశారు. ఈసందర్భంగా శారదాబాయి మాట్లాఘెవ ఈకార్యక్రమంలో ఉ పాధ్యాయులు గుర్రం రవీందర్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.వెంకట్‌రెడ్డి, కె.శ్రీధర్, వి.ఇంద్ర, సయ్యద్‌అజీపాషా, తసినేమ్‌ఆరా, పూర్వవిద్యార్థులు వేముల నాగేందర్, కత్తెరపల్లి వేణు, కత్తెరపల్లి కిరణ్, విలాసాగరం శ్రీనివాస్, రవిబాబు, ఆవునూరి కుమారస్వామి, బాసాని శ్రవణ్, బైరి ఈశ్వర్, రాగి శ్రీధర్, గుండు శ్రీధర్, కమలాకర్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య

నవతెలంగాణ-సుబేదారి

విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ తెలం గాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన సెమీ స్కిల్ కార్మికులకు విదేశీ ప్లేస్మెంట్ ను సులభతరం చేయడానికి కషి చేస్తున్నదని డిఈవో తెలిపారు. టామ్‌కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరీ, జపాన్, పోలాండ్, రొమేనియా, యూకే దేశాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు నమోదిత ఏజెన్సీ లతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో నైపుణ్యం కలిగిన కార్మికులకు అధిక డిమాండ్ ఉందని, ఈ ఉద్యోగాలు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీ వుంటుంది. అభ్యర్థులు రిక్రూట్మెంట్ ప్రక్రియను సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా సులభతరం లో టాంకామ్ సహాయము చేస్తుంది. ఈ నేపథ్యంలో విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేందుకు టామ్ కామ్ ఆగస్టు 5 నుంచి హనుమకొండ,ములుగు రోడ్డు ప్రభుత్వ ఐటిఐ లో జిల్లాలోని ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహిస్తుంది. ఆస్ట్రేలియా మైనింగ్ ఇండస్ట్రీ, ప్లాంట్ మెకానిక్ ,మెకానికల్ , పిట్టర్, మెకానికల్ ఇంజనీర్, బెల్ట్ టెక్నీషియన్ ఇతర పరిశ్రమ సిఎంసి మిషన్స్, వెల్డరు ,బాయిలర్ మేకర్, ఫ్యాబ్రికేటర్ జాబ్స్ ఉన్నాయి. జర్మనీ మీట్ ప్రాసె సింగ్,మీట్ ప్రాసెసింగ్ ఫుడ్‌రిటైల్ సేల్స్, కన్స్ట్రక్షన్, సాంకేతిక రంగం, మెకాట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, మెటల్ బిల్డర్, మోడల్ బిల్డర్, విద్యార్హతలు కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ లేదా,ఐటిఐ లేదా, గ్రాడ్యుయేషన్ కలిగి ఉండాలి .ముందస్తు అనుభవం అవసరం లేదు 22 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. యూకే లోలైన్‌మాన్, కోసం ఐటిఐ, డిప్లొమా, ఎలక్ట్రికల్ ,గ్రాడ్యుయేషన్ రెండేళ్లలైన్‌లైన్ అనుభవం ఉండాలి. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు టామ్‌కం వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ లో నమోదు చేసుకోగలరు మరిన్ని వివరాల కోసం టామ్ కామ్ తెలంగాణ గౌట్ డాట్‌ఇన్ నీ సందర్శించండి లేదా టామ్‌కామ్ 9701732697, 7893566 493 ,83286 02231 ను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య తెలిపారు.

IN THE COURT OF III[rd] ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 376 OF 2023

Between :
Sripada Satyanarayana & others ...Petitioners/Plaintiff
And
1) The Superentendent Regional Eye Hospital Warangal & others ...Defendant

NOTICE

To,
To whom so ever it may concern

Where as the plaintiffs have filed the above suit praying the Hon'ble court for declaring the plaintiffs as legal heirs of the deceased Maturi Rajeshwari and the same stands posted to 24-08-2023. If anybody wants to contest the above suit they are directed to appear before the Hon'ble court either directly or through councel on the said date i.e 24-08-2023 otherwise the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
M. VENKAT RAJA REDDY
Advocate
H.No. 1-7-928, Ekashila Society Colony, Hunter Road, Hanamkonda, Cell : 99850 64440

పాఠశాల విద్యలో ప్రాథమిక విద్య పునాది

జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై



నవతెలంగాణ-కాజీపేట

పాఠశాల విద్యలో ప్రాథమిక స్థాయి విద్య పునాది లాంటిదని ప్రాథమిక విద్య బోధించే ఉపాధ్యాయుల కృషి గొప్పదని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై అన్నారు. కాజీపేట మండల వనరుల కేంద్రంలో నిర్వహించబడుతున్న ఎఫ్ ఎల్ ఎన్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం అమలుపరుస్తుందని అందులో భాగంగా కాజీపేట మండల స్థాయిలో తెలుగు గణిత ఆంగ్ల భాషలలో రెండు రోజుల శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ రాష్ట్రస్థాయిలో పాఠ్యప్రణాళికలను ముద్రించి అందజేస్తుందని ప్రతి ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికను ఆధారంగా బోధనోపకారాలను తయారు చేసుకుని తరగతి గదిలో బోధన కొనసాగించాలన్నారు. తరగతి గదిని ప్రపంచంగా భావించి అంకితభావంతో బోధన జరిపినప్పుడే ఆశించిన విద్యా లక్ష్యాలు సాధించబడతాయని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో కాజీపేట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల నుండి 31 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామ్ కిషన్ రాజ్, కోర్సు డైరెక్టర్ మనోజ్ కుమార్, మడికొండ ప్రిన్సిపల్ సంధ్యారాణి, కాజీపేట బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మామిడాల రాజేంద్రం, కాజీపేట బాలుల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, రాంప్రసాద్, ప్రవీణ్ కుమా,ర్ రేణుక, అష్రఫ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి చందర్‌రావు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన జరుగుతున్న రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు అన్నారు. వరంగల్ నగరంలో ఆగస్టు 17, 18 తేదీలలో జరుగుతున్న తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని బుధవారం అబ్బనీకుంట లోని రైతు భవన్‌లో చందర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు 50 శాతం అదనంగా రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చెల్లింపు చట్టం చేసి రైతులకు ఆదాయ భద్రత కల్పించాలన్నారు. విత్తనంనుండి పంటఅమ్మకం వరకు రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేయాల్సిన కేసీఆర్ రైతుల సమస్యల పరిష్కారానికి రైతుబంధు పథకం సర్వరోగ నివారిణిగా భావించడం సరికాదన్నారు. రైతులకు అన్ని రకాల రుణమాఫీ చేయడంతో పాటు అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్ ప్రధాన కార్యదర్శి గోనే కుమారస్వామి కోశాధికారి సంపత్ కుమార్ నాయకులు నర్సయ్య, వీరమల్లు, గోపాల్, సమ్మయ్య శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకై సర్వే

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామ పరిధిలోని బాలుతండ గ్రామాన్ని నూతన గ్రామ పంచయతీగా ఏర్పాటు చేయుటకు మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి ఆధ్వర్యంలో మండల సర్వేయర్ సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలు తండా గ్రామ మొత్తం జనాభా 751 కలిగి ఉంది. గ్రామంలో మొత్తం 195 కుటుంబాలు ఉన్నాయి. గ్రామపంచాయతీ ధర్మరావు పేటకు సుమార కిలోమీటర్ మేర దూరంలో ఉండడంతో పరిపాలన లోపం ఏర్పడుతుందని బాలు తండా గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారని తెలిపారు. ఉన్నత అధికారుల బాలు తండా గ్రామానికి సంబంధించిన పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అందులో భాగంగానే గ్రామాన్ని సర్వేయర్ సహాయంతో బుధవారం సర్వే చేయించి, అక్షాంశాలు రేఖాంశాల ద్వారా గ్రామ మ్యాపును తయారుచేసి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి, మండల సర్వేయర్ శ్రీనివాస్,ఖానాపురం వీఆర్ఏ మహేందర్, ధర్మ రావు పేట ఉపసర్పంచ్ భూక్యకైక తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT WARANGAL
A.S.NO. 164 OF 2022

Between:
Dongala Ellamma ... Appellant
And
Smt. Odela Venkatamma ...Respondents

To
R-10) Pailla Nagender, S/o. Krishnamurthy, Age: 55 years, Occu: Business, R/o.H.No.11-8-59, Gandhi Nagar, Warangal city and District.

NOTICE

Please take notice that the above named Appellant has filed the above Appeal aggrieved by the Judgement and Decree,dt : 28-06-2018 passed by the V Addl. Junior Civil Judge at Warangal in O.S.No.285 of 2007 before the Hon'ble court and the said Appeal is posted on 09-08-2023 for your appearance. Therefore you are required to appear on 09-08-2023 at 10.30 am either in person or through an Advocate. If you failed to attend before the Hon'ble court on the aforesaid date of hearing, the Appeal will be heard on your absence.
Hence this notice

//BY ORDER OF THE COURT//
DUSSA JANARDHAN
Advocate
H.No.1-7-1246, Advocates Colony, Hanumakonda-506001

IN THE COURT OF THE MOTHER ACCIDENTS CLAIMS TRIBUNAL 1ST ADL DISTRICT JUDGE AT WARANGAL
M.V.O.P.NO 117/2023

Between:
1.banoth isathri@isthari ... Claim petitioners
And
1) I.Sampath
2) The New India Assurance Co. Ltd, rep.by it's branch manager, warangal ...respondents

1) Lokini Sampath S/o. Muthaiah, age: 59 years, occu. driver cum owner of innova car bearing no.TS 03 EV-8597, R/o H.No 5-11-537, Vidyaranyapuri colony ,Srinagar colony,warangal district is the respondent now herein.

The Claim petitioners above named had filed the petition against you for compensation and said petition is posted to **28-08-2023.** This you are hereby directed to appear before this court in person or by a pleader duly instructed on **28-08-2023 at 10.30 AM** to show cause against the said petition, failing which you will be set ex-parte and the matter will be heard and decided on merits.

// BY ORDER OF THE COURT//
THOTAKURI SRINIVASA RAO
ADVOCATE
KHAMMAM
Cell : 8247876506

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ వెంకటేశ్వరబాబు



నవతెలంగాణ-మహబూబాబాద్

తొర్రూరు డీఎస్పీ గా జి.వెంకటేశ్వర బాబు బాధ్యతలు స్వీకరించి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మహబూబాబాద్ లో ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిశారు. 1991 బ్యాచ్ ఎస్సైగా విధులలో చేరి మొదటి పోస్టింగ్ భూపాలపల్లి, సుబేదారి, మహబూ బాబాద్, వరంగల్ లో విధులు నిర్వహించారు. 2008 లో సీఐ గా పదోన్నతి పొంది పాలకుర్తి, సుబేదారి, హన్మకొండలో విధులు నిర్వహించారు. డీఎస్పీగా 2017లో పదోన్నతి పొంది ఏసీపీగా స్టేషన్ ఘనపూర్, ఇంటెలిజెన్స్, డీఎస్పీ కొత్తగూడంలో విధులు నిర్వర్తించి ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు.

పార్టీ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం



నవతెలంగాణ-బయ్యారం

మండల సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆదర్శ వివాహం నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం కుక్కడం గ్రామానికి చెందిన వధువు బింగి శృతి తల్లిదండ్రులు బింగి శ్రీనివాస్-గౌతమిలు, వరుడు మండల కేంద్రానికి చెందిన బొమ్మగాని విష్ణుతల్లిదండ్రులు బొమ్మగాని సురేష్-సుజాతల కుమారుడు విష్ణు, శృతిల వివాహానికి అధ్యక్షులుగా సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తోడుసు యాదగిరి, ఆచార్యులుగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండ రాజన్నలు నిర్వహించారు. ఈవివాహానికి సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నిడికొండ చంటి, ఎన్.మోహన్ వారి వారి కుటుంబ సభ్యులు వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు ఈ వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు.

మోడ్రన్ ధోబి గాట్లకు శంకుస్థాపన



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో 19వ వార్డులో కొరివి రోడ్డులో టీయుఎఫ్ ఐడీసీ నిధులతో రూ.రెండు కోట్ల అంచనాతో నిర్మించనున్న మోడ్రన్ ధోబి గాట్ల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ శంకుస్థాపన చేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. రజకుల సౌకర్యార్థం దోబీ ఘాట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఘాట్లను సద్వినియోగం చేసుకొని రజకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణి , గద్దె రవి, చిట్యాల జనార్దన్, గోగుల రాజు, కౌన్సిలర్లు కౌన్సిలర్ కర్పూరపు పద్మ, బుజ్జి వెంకన్న, బాలునాయక్, నిమ్మల శ్రీనివాస్, దౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్‌లు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనం చారిత్రాత్మకం: మంత్రి సత్యవతిరాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని, ఆర్టీసీ అభివృద్ధికి విజయ సోపానమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వ శాఖలో విలీనం చేయాలనే కేబినెట్ నిర్ణయాన్ని హర్షిస్తూ బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నష్టాలు చవి చూసి ప్రైవేట్ అయ్యే స్థితిలోకి నెట్టబడిన ఆర్టీసీని సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో లాభాల బాట పట్టించారన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు.



ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు, కార్మికులతో కలసి మంత్రి సత్యవతి రాథోడ్‌తో స్వీట్స్ తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోతు బిందు, డిపో మేనేజర్, ఆర్టీసీ కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనలంద పాఠశాల స్కూల్ బస్సు బోల్తా

డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణం

స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు..

ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు

యాజమాన్యం, డ్రైవర్‌పై క్రిమినల్ కేసు నమోదు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు కేంద్రంగా నడుస్తున్న శ్రీనలంద పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు దంతాలపల్లి మండలం బొడ్లడ గ్రామ సమీపంలో బుధవారం ఉదయం బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం విద్యార్థులను తీసుకురావడానికి బొడ్లాడ గ్రామానికి వెళ్లిన బస్సు 30 మంది విద్యార్థులను ఎక్కించుకొని తిరిగి వస్తుండగా బొడ్లాడ సమీపంలో బోల్తా పడింది. ఈప్రమాదంలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లనే ఈప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. సంఘటనా స్థలాన్ని మండల విద్యాధికారి గుగులోతు రాము సందర్శించారు. ప్రమాదానికి కారణాలను తెలుసుకొని పూర్తి నివేదికను జిల్లా విద్యా అధికారికి అందజేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థి సంఘాల ఆందోళన

శ్రీనలంద పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు లేవని, పలు విద్యార్థి సంఘాలు అనేక మార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పర్మిట్ లేని బస్సులు, అవగాహన లేని డ్రైవర్లను పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీనలంద యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు

శ్రీనలంద పాఠశాల యాజమాన్యంపై, బస్సు అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పురుషోత్తంపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు దంతాలపల్లి ఎస్సై సిహెచ్ రమేష్‌బాబు తెలిపారు. బస్సు ప్రమాదానికి గురైనప్పుడు బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిలో ఏడుగురికి గాయాలయ్యాయని, విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

మిషన్ భగీరథ పంపుల పరిశీలన



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని గోపాలపురం కాలనీలో గల మిషన్ భగీరథ పంప్ హౌజ్ వద్ద విద్యుత్ సమస్యతో మోటార్లు ఆగిపోయి నీటి సరఫరా నిలిచి పోయిన పంప్ హౌజ్‌లను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణిలు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు విద్యుత్, మిషన్ భగీరథ ఎన్‌సీసీ అధికారులను పిలిపించి విద్యుత్ ప్యానెల్ బోర్డ్ లోను పరిశీలించి వారితో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట మున్సిపల్ ఏఈ సురేష్ విద్యుత్ ఏఈ సంగీత , మిషన్ భగీరథ ఎన్‌సీసీ కంపెనీ ఎస్‌పీఎం రమణారావు, విద్యుత్, మున్సిపల్, నీటి సరఫరా సిబ్బంది ఉన్నారు.

కులవృతుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ- లింగాలఘనపురం

అంతరించిపోతున్న కుల వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.లక్ష ఆర్థిక సహాయ పథకాన్ని పెట్టిందని, జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల సమీపంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన బీసీ కుల వృత్తులకు రూ.లక్ష ఆర్థిక సహాయ కార్యక్రమంలో శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపికైన ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.1లక్ష సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రూ.లక్ష ఆర్థిక సహాయం కోసం సుమారు 5258 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించిన పిదప 3684 లబ్ధిదారులు ఎంపికైనారని, ప్రస్తుతము దాదాపు 298 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందించామని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులందరికీ ఆర్థిక సహాయం మరో విడత అందించుటకు స్వయంగా నేనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అర్హులైన కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించి వారి జీవనోపాధిని బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ కుల వృత్తులకు రూ.లక్ష సహాయ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. భారతదేశం మొత్తం గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఫలాలను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లోని పట్టణాల్లో మన హైదరాబాద్ గ్రీన్ సిటీగా రికార్డు సృష్టించిందని తెలిపారు. గత పాలకులు తెలంగాణ ఇస్తే ఏమి సాధిస్తారు అని ఎద్దేవా చేసిన వాళ్లే ఇప్పుడు అభివృద్ధిని చూసి ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం ద్వారా రాష్ట్రంలో సుమారు 8శాతం వృద్ధి చెందిందని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం ద్వారా రికార్డు సృష్టించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూడడమే నిలువెత్తు నిదర్శమన్నారు. ఆర్టీసి ఉద్యోగుల కష్టాలను గుర్తించి ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు, అర్హులైన వారికి పెన్షన్లు అందిస్తూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఆర్డీఓ మురళీకృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారులు సిద్దిపేట, జనగామ మురళీ, రవీందర్, నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జనగామ పట్టణంలోని కౌన్సిల్ మెంబర్‌లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలైన సేవచేసే వారిగా ఉండాలి

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మానవీయ కోణంలో ఉండి, ప్రతీ ఉద్యోగి ప్రజలకు మేలైన సేవచేసే వారిగా ఉంటూ మంచి పేరు ప్రఖ్యాతి పొందాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆర్టీసీ ఉద్యోగులు, వీఆర్ఏల నియోజక వర్గ స్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వీఆర్ఏల పేస్కేల్, ఆర్టీసి కార్మికులను సర్వీస్ క్రమబద్ధీకరణకు కృతజ్ఞతగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న గొప్ప వ్యవస్థ వీఆర్ఏలదని వారిని ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ విద్యా అర్హతల ప్రామాణికతతో నియమించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు, తెలంగాణ మోడల్‌ను, దేశ ప్రజలందరూ కావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. ఆర్టీసీ సేవలకు గుర్తింపుగా, సీఎం కేసీఆర్ వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించిన మనసున్న మారాజని కొనియాడారు. వీఆర్ఏల క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం సంతోషదాయకమని శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ సురేష్ కుమార్, బీఆర్ఎస్ చిల్పూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, ఎంపిటిసి దయాకర్, వెంకటస్వామి, యూత్ నాయకులు గుండె మల్లేష్, ఆర్టీసీ ఉద్యోగులు సురేందర్, యాదగిరి, అశోక్, రెవెన్యూ సిబ్బంది జయరాజు, పాలెపు శ్రీను, రాము, రమ్యజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



పబ్లిసిటీ కాదు.. ప్రభుత్వ సాయం అందించండి

నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్



నవతెలంగాణ-గూడూరు

బీఆర్ఎస్ పార్టీ నాయకులు పబ్లిసిటీ కోసం కాకుండా ప్రజలకు ప్రభుత్వం నుంచి సాయం అందించాలని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు బుధవారం మండలంలోని గుండెంగ గ్రామంలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను, నిర్వాసితులైన బాధితులతో కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు తదుపరి గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ భారీ వర్షాలతో రాష్ట్రంలో తీవ్ర నష్టం వాటిల్లిందని, రాష్ట్రప్రభుత్వం నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30000 పంట నష్టపరిహారం అందించాలని, ఇండ్లు కోల్పోయి నిర్వాసితులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. మొన్న స్థానిక ఎమ్మెల్యే దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించిన సందర్భం చూస్తే కేవలం ప్రచారం కోసం మాత్రమే సందర్శించినట్లు విమర్శించారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిట్టి వెంకన్న, యూత్ మండల అధ్యక్షులు బొల్లికొండ మధు, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రామ్‌రెడ్డి, కేసముద్రం సింగల్ విండో చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు పోతరాజు రాజు, మహిళ మండల అధ్యక్షురాలు స్వర్ణలత, అర్రేమ్ వీరస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు కంకటి ముక్తీశ్వర్, గోపాగాని మహేందర్, గడిలా రమేష్, చీకటి శ్రీనివాస్, బీమగాని శ్రీనివాస్, వార్డు సభ్యులు శివ, కిషన్ వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

మంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిసిన అంగన్‌వాడీ టీచర్లు



నవతెలంగాణ-నెల్లికుదురు

అంగన్‌వాడీ టీచర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావు, మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, పి డీ హైమావతిని మహబూబాబాద్ లో తెలంగాణ అంగన్‌వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు అంగన్‌వాడీటీచర్లు రాజేశ్వరి, శ్రీలక్ష్మి, విజయ, మంజుల, సరోజలు బుధవారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో మాసమస్యలపై చర్చించి ఆమోదం తీసుకోవాలని మాకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు. కలిసిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు సులోచన, జక్కుల మంగమ్మ టీచర్లు శ్రీలక్ష్మి రాజేశ్వరి, మంజుల, విజయ, ఇందిర, వీరలక్ష్మి వెంకటలక్ష్మి, సరోజన హిమబిందు, సునీత, లీలావతి, తార, వివిధ, గ్రామాల టీచర్లు, ఆయా లు పాల్గొన్నారు.

టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని బమ్మెర, జాఫర్‌ఘడ్ టూరిజం ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండు రంగారావు సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా టూరిజం ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, అందులో భాగంగానే పాలకుర్తి, వల్మిడి, బమ్మెర, జాఫర్‌ఘడ్ తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ద్వారా పనులు నిర్వహిస్తున్నామని చెప్పారు. బమ్మెర, జాఫంఘడ్‌లలో అంతర్గత రోడ్లు, వసతి గృహాలు, మెట్లు, కొండపై గుండం తదితర అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించామని చెప్పారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ తనకు నివేదిక అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి గోపాల్ రావు, ఆర్‌అండ్‌బి, ఈఈ హూస్సేన్, పురావస్తు శాఖ అధికారి నరసింహ నాయక్, సంబంధిత కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుందారం పాలకుర్తి రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

చెట్టును ఢీ కొట్టిన ఎర్టీగా వాహనం.. ఒకరు మృతి



నవతెలంగాణ-లింగాలఘనపురం

అతీవేగంతో వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టిన ఎర్టీగా వాహనం ఘోర రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని కుందారం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా పాల్వంచ మండలంలోని ఉలుచనురూ గ్రామానికి చెందిన అంబటి ప్రశాంత్, అంబటి సింధూజ, అంబటి శ్రీను, అంబటి నాగమణి కుటుంబసభ్యులు పాల్వంచ నుంచి హైదరాబాద్ పాలకుర్తి మీదుగా వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అతివేగంతో నిద్ర మత్తులో చెట్టును ఢీ కొట్టిన ఎర్టీగా వాహనం నెంబర్ టిఎస్ 13 ఈసి 7426 చెట్టును బలంగా ఢీకొనడంతో వాహనం నుజ్జునుజ్జు అయింది. కారు డ్రైవింగ్ చేస్తున్న ప్రశాంత్ ప్రక్కనే కూర్చున్న సింధూజ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి శ్రీను తల్లి నాగమణిలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎస్సై ప్రవీణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కొత్తపేట గ్రామ పంచాయతీకి చెందిన యువకుడు నారవోని రమేష్(28) బుధవారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. మండల కేంద్రంలోని సీనియర్ పాత్రికేయులు వీరన్న (హైదరాబాద్ నగరంలో సాక్షి పాత్రికేయులు) అనారోగ్యంతో మరణించడంతో వారి స్వగృహానికి వెళ్లి వీరన్న భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, గార్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతు జిల్లా కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు తొట్టి కృష్ణ, సురేష్, సందీప్, వీరవైన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ దామాలలో కనీస వసతులు కరువు

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్



నవతెలంగాణ-నర్సింహులపేట

మనిషి జీవిత గమనంలో చివరి మజిలీ అంతిమ యాత్ర ..బతికి ఉన్ననాళ్ళు..ఎన్నో కష్టాలు, నష్టాలకు, దుఃఖాలకు లోనై అలసిపోయిన దేహం చివరకు స్మశాన వాటికకు చేరుకుంటుంది. ధనికుడు, బీదవాడు అనే తేడా లేకుండా అందరూ కూడా చనిపోయాక ఒకే దగ్గర కలిసే స్థానం వైకుంఠ దామం. ఇక్కడ జరిగే కర్మ ఖాండలకు బంధుమిత్రుల అందరూ హజరవుతారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రతి మనిషి ఆఖరి ప్రయాణం ప్రశాంతంగా ముగిసేందుకు వైకుంఠ దామాలను స్వర్గ పూరిగా మార్చాలని, ఆధునిక వసతులలో అన్ని రకాల సౌకర్యాలతో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో కర్మ ఖాండలు నిర్వహించుకునేలా వైకుంఠ దామాలు నిర్మించడానికి ప్రతి గ్రామపంచాయతీకి రూ.10 లక్షల నుంచి 12 లక్షలు రూపాయలు వెచ్చించారు కాని నర్సింహులపేట మండల వ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా వల్ల స్థలాల ఎంపికలో నిబంధనలు పాటించకుండా గ్రామ శివారులో చెరువుల, కుంటల, ఆకేరు వాగు ఒడ్డున వరుద ముంపు ప్రాంతాల్లో కొన్నింటికి సరైన దారి లేకుండా వైకుంఠ దామాలు నిర్మాణం పూర్తి చేసినా కొన్ని అధికారికంగా ప్రారంభించినా, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా మనిషి బతికి ఉన్నప్పుడు ఎలా జీవించినా చనిపోయిన తర్వాత మాత్రం దహన సంస్కారాలు గౌరవ ప్రధంగా చేసి అంతిమ యాత్ర సాఫీగా జరగాలనే ప్రభుత్వ లక్ష్యం అధికారుల అలసత్వంతో నీరు కారి పోతుంది. వైకుంఠ దామాలలో కనీస మౌలిక వసతులైన నీరు, కరెంట్ కూడా లేక పోవడంతో మండలంలో కొమ్ముల వంచతో పాటు చాలా గ్రామాల్లో చీకట్‌లో సెల్ ఫోన్ లైట్ల వెళుతురులో దహన సంస్కారాలు నిర్వహించుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యుడు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు.

నేటి నుండి 10 వరకు మాప్ అప్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ నులిపురుగుల నవారణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 3 నుండి 10 వరకు మాప్ అప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 2న అన్ని వాట్సప్ గ్రూపుల్లో టామ్ టామ్, పత్రిక ప్రకటన, వాతావరణ అనుకూలతను బట్టి ర్యాలీ నిర్వహించాలని, 3న ప్రారంభ కార్యక్రమం సందర్భంగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో గౌరవ ప్రజాప్రతినిధులను, సంబంధిత శాఖ అధికారులను, ప్రజా సంబంధాల ప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించాలని చెప్పారు. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్ర, చెంచాలో పొడి చేసి నీళ్ళలో కలిపి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ తాగించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు మాత్ర నమిలి చప్పరించిన తరువాత నీరు తాగించాలని, ఎతఎఫ్ఐ మాత్ర మింగిన తరువాత ఏవిధమైన దుష్పరిణామాలు వచ్చినా వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి, వైద్యాధికారికి తెలిపి దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తరలించాలిని కోరారు. ఆల్బెండజోల్ మాత్ర తీసుకున్న తరువాతనే ఆహారం ఇవ్వాలని, మాత్ర ఇంటి వద్ద వేసుకొనుటకు ఇవ్వొద్దని, ఖాళీ కడుపుతో ఉన్న వారికి ఇవ్వొద్దని, పాఠశాలలు, కళాశాలల్లో సంబంధిత ఉపాధ్యాయులు మాత్రలు మింగించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో ఓటర్ల జాబితా కనుగుణంగా చేపడుతున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మహబూబాబాద్ నియోజకవర్గంలో 275 డోర్నకల్ నియోజక వర్గంలో 256 మొత్తంగా 531 ఉన్నాయన్నారు. అలాగే పాక్షిక నియోజకవర్గం లైన పాలకుర్తి కి చెందిన పెద్ద వంగర, తొర్రూరు ములుగు నియోజకవర్గానికి చెందిన కొత్తగూడా గంగారం ఇల్లందు నియోజకవర్గానికి చెందిన గార్ల బయ్యారం మండలాలకు సంబంధించి 233 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మొత్తంగా జిల్లాలో 764 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులను ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు రవీంద్రనాథ్ అఖిలపక్ష ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న గద్దె రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్.నాయుడు బీజేపీ పార్టీ గోటేటి లక్ష్మీనరసింహారావు ఎలక్షన్ విభాగం అధికారులు అనురాధ బాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరబాబు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డీఎస్పీగా జి. వెంకటేశ్వరబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ ఎ.రఘు సైబర్ సెక్యూరిటీ వింగ్‌కి బదిలీ కాగా జగిత్యాలలో డిసిఆర్‌బీలో పని చేస్తున్న వెంకటేశ్వరబాబు తొర్రూరు డీఎస్పీగా నియమితులయ్యారు. ఈసందర్భంగా తొర్రురు సీఐ సత్యనారాయణ, మరిపెడ సీఐ రాజు, తొర్రురు సబ్ డివిజన్ ఎస్సైలు వెంకటేశ్వర బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి అమలు పరుస్తున్న మౌలిక భాషా గణిత సామర్థ్యాల శిక్షణ తొలిమెట్టు కార్య క్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో విజ యవంతం చేయాలని మండల విద్యాధికారి గుగులోతు రాము అన్నారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థినీవిద్యార్థులకు చదవడం రాయడంలో గల సామర్థ్యాల సాధనకు ఈకార్య క్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. కావున మండలంలోని అన్ని పాఠశాలలు కూడా ఈకార్యక్రమాన్ని అమలుపరిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాల్లో నేటి నుండి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమైనాయని ఇందులో భాగంగానే మండల పరి ధిలోని ఉపాధ్యాయులు మొదటి విడతలో భాగంగా 50 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి తుమ్మ వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్లు బి. కృష్ణమూర్తి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



పంచాయతీ కార్మికుల చేత బిఆర్ఎస్ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించు కుంటుందని వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని మాజీ వైస్ఎంపీపీ ముద్దం సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ నేతలు సంఘీభావం ప్రకటించారు. మీ న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామపంచాయతీ ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేస్తామన్నారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసరి భద్రరెడ్డి,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలివేరు బిక్షపతి, వార్డు సభ్యులు పెద్దబోయిన రవి,రేగుల రాజేష్,సిలువేరు ప్రసంగి,రాజు,మల్లయ్య, ఇమ్మడి పవన్,ఎరుకలి రఘు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి ఏర్పాట్లు

నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతంగా జిల్లా వ్యాప్తంగా అన్ని డిపార్ట్మెంట్లు సమన్వయంతో విజయవంతముగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటరమణ కోరారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం గురువారం విజయవంతం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని బుధవారం ప్రకటన విడుదల జేసిన ఆయన మాట్లాడుతూ మండలస్థాయి, గ్రామస్థాయిలో సమన్వయ కమిటీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాడం సిబ్బందికి శిక్షణ ఇవ్వాడం జరిగిందని అన్నారు. . ఈ కార్యక్రమానికి ముందు రోజు గ్రామాలలో టాంటాం ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెల్పినరు. వరంగల్ జిల్లాలో ఒక సంవత్సరము నుండి 19ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలు అంగన్వాడి సెంటర్లలో, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ,జూనియర్ కళాశాలలో మరియు ప్రైవేటు స్కూల్స్, కాలేజెస్‌లలో 1,91 380 పిల్లలను గుర్తించడం జరిగినది. వీరందరికీ జాతీయ నులి పురుగుల దినోత్సవం నాడు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని తెలిపారు.

తొలిమెట్టుతోనే మెరుగైన బోధనా పద్ధతులు

నవతెలంగాణ-పర్వతగిరి



ఉపాధ్యాయులకు బోధన పద్ధతులను మెరుగుపరచడానికి తొలి మెట్టు శిక్షణ తరగతులు ఎంతగానో తోడ్పడుతాయని పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డిఅన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఆరు రోజులపాటు ఈ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి లింగారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాన్ని పెంచుతుందని, తద్వారా విద్యార్థులకు ఇంకా సులభతరమైన పద్ధతిలో బోధించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ శిక్షణ తరగతులను ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్ పి ఎస్ ఎస్ పర్వతగిరి పాఠశాలల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం డి జలీల్, డి ఆర్ పి లు రామ్మోహన్, అశోక్ రిసోర్స్ పర్సన్ టి. చైతన్య, డి.కిషోర్ అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఎమ్మార్సి సిబ్బంది నాగినేని శిల్ప,గారే జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ గౌడ్

నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం ఎస్సైగా మాధవ్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జఫర్గడ్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహించి బదిలీపై ఖానాపురం బదిలీపై వచ్చినట్లు వారు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారాలపై కషి చేస్తామని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సమస్యలు ఎదురైనా ప్రజలు ధైర్యంగా ఎస్ఐ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

నవతెలంగాణ-పర్వతగిరి

పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందస్తుగా గాలికుంటు టీకాలు తప్పనిసరి వేయించాలని పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పశు వైద్యశాల లో బుధవారం మండల పశువైద్య అధికారి డాక్టర్ వి.నరేష్ ఆధ్వర్యం లో పశువులకు గాలికుంటు టీకాలు ప్రారంభించారు.అలాగే 3 నెలలు పై బడిన గో జాతి మరియు గేదె జాతి పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, జే వి ఓ అమరావతి, వెటర్నరీ సిబ్బంది లక్ష్మణ్, కుమార్, వెంకన్న ,ఉపేందర్, సుల్తాను. పాడి రైతులు జూలపల్లి దేవేందర్ రావు, సుధాకర్ బొట్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-సుబేదారి



మొరంచపల్లి వరద బాధితులకు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయ్యింది అని టిడిపి నేత అర్మనపల్లి విద్యాసాగర్‌రావు అన్నారు. వారు మాట్లాడుతూ 300 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, 25కే.జి బియ్యం బస్తాలు, దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. చనిపోయిన నలుగురు కుటుంబ సభ్యులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ భూపాలపల్లి నియోజకవర్గంలోని మొరంచపల్లిలో వరద బాధితులకునిత్యవసర వస్తువులు ,300 బియ్యం బస్తాలు దుప్పట్లు, మతిచెందిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం టిడిపి నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బందం జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుల బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పైడి గోపాల్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి లు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, నేతలు వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్మనపల్లి విద్యాసాగర్ రావు. వరంగల్ పశ్చిమ ఇంచార్జి ఎండీ.రహీమ్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి చాడా మరియ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పుట్ట రజినీకాంత్, భూపాలపల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ యం.జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బుధవారం రోజున హనుమకొండ, ఐదవ డివిజన్లో ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ను హనుమకొండ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు శరవేగంగా పెరుగుతున్న కంప్యూటర్ నాలెడ్జ్ పిల్లలకు విద్యార్థిదశనుండే అలవర్చుకుంటే ఎంతో భవిష్యత్తు ఉంటుంది, ఈ కంప్యూటర్ యుగంలో ప్రతి విద్యార్థికి చాలా ముఖ్యమైనది కంప్యూటర్ నేర్చుకోవడం చాలా అవసరంఅన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ జైన్ పాషా, కంప్యూటర్ ఇంచార్జ్ అనూష, పిటి జనార్దన్, స్కూల్ టీచర్స్ విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పైడిపల్లి సెక్టర్ ఏనుమాముల -5వ సెంటర్ లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సూపర్ వైజర్ జక్కుల లావణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు ముర్రుపాలు, తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. చిన్న పిల్లలకు ఆరు నెలల వయస్సు వరకు తప్పనిసరిగా తల్లిపాలు తాగించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ కే. లత, ఆయాలు, బాలింతలు, గర్భిణీలు, పాల్గొన్నారు.

తాపీ సంఘం అధ్యక్షుడిగా మాట్ల రాజేందర్

నవతెలంగాణ-కమలాపూర్

బాపూజీ గహ నిర్మాణ తాపీ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. బాపూజీ గృహ నిర్మాణ తాపీ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా మాట్ల రాజేందర్, ఉపాధ్యక్షులుగా పిల్లి శ్రీనివాస్, క్యాషియర్ పుల్ల రాజు, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి సహకార దర్శిగా కొలువురు సునీల్ కుమార్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్ల రాజేందర్ మాట్లాడుతూ బాపూజీ గహ నిర్మాణ తాపీ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తాపీ మేస్త్రీలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

గురిజాలలో వైద్యశిబిరం

నవతెలంగాణ-చెన్నారావుపేట



గ్రామాల్లోని వ్యాధిగ్రస్తులకు రోగ నిర్ధారణ పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సరోజ తెలిపారు. మండల పరిధిలోని గురజాల గ్రామ పంచాయతీలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నివారణకు దోమ తెరలు వాడాలని సూచించారు. జ్వర లక్షణాలు ఉంటే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడిశాల మమత సదానందం, ఎంపీటీసీ బండారి శ్రీలత, సబ్ యూనిట్ ఆఫీసర్ నందా, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, సువార్త, వైద్య సిబ్బంది శివాజీ, వెంకట రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం బస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళ నంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేయడంపై స్వాగతి స్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. రవాణా వ్యవస్థ ను మరింత బలోపేతం చేయడానికి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం మెరుగు పరచడానికి సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. సంస్థలోని దాదాపు 43 వేల మంది సిబ్బంది శ్రమకు దక్కిన గౌరవమన్నారు. సీఎం కేసీఆర్ కు కతజ్ఞతలు తెలిపారు ఈనిర్ణయంతో సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి.. ప్రజా రవాణా వ్యవస్థను తెలంగాణలో మరింతగా ప్రయాణికులకు చెరువకావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మెనేజర్, ప్రయివేటు బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్,, బీఆర్టీయు జిల్లా అద్యక్షులు గోనె యువరాజు, ఆర్టీసీ కార్మికులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించాలని బీజేపీ ధర్నా

ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్‌ను మించిపోయిన పెద్ది : మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి



చెప్పిన అబద్దాలను నిజం అని నమ్మించి ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్‌కే గురువు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ పెద్ది ఇచ్చిన హామీలను మరిచి కొత్తవాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టడంలో దిట్ట అని తెలంగాణ ఉద్యమకారుల బ తుకులను ఆగంచేసి వారి బతు కుల తో ఆడుకుంటున్న చరిత్ర పెద్దిసుదర్శన్‌రెడ్డిదిఅ న్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రతి నియోజకవర్గం లో అమలు చేసిన వచ్చినప్పటికీ నల్లబెల్లిలో ఒక్కటి కూడా అందించకుండా రేపు వస్తాయి మాపు వస్తాయని కాలం వెళ్లబుచ్చుతున్నది సుదర్శన్‌రెడ్డి అని రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు.

మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్ రూములు అందించాలని డిమాండ్ చేశారు. అల్లుడు వస్తే ప్రత్యేక గది అంటూ సినిమా చూపించిన కేసీఆర్ ఆ తర్వాత మాట మార్చి సొంత జాగాఉంటే ఇంటి నిర్మాణానికి 5 లక్షల అని చెప్పి ఆ తర్వాత రూ. 3 లక్షల అని బుకాయించి మాయమాటలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక ఇబ్బందులు పడుతూ ఉద్యమం చేసిన వారిలో బాగుపడింది ఎవరో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆర్థికంగా ఉద్యమం పేరుతో బాగుపడింది పెద్ద తన ఇంట్లో ఇద్దరికీ పదవులు వచ్చాయని ఆనాడు తనతో పాటు ఉద్యమం చేసిన ఉద్యమకారులు ఎక్కడున్నారు వారి పరిస్థితి ఏమిటి అని విచారం వ్యక్తం చేశారు.

ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి, గత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట నియోజకవర్గానికి ఏం చేశారో నేను ఎమ్మెల్యేగా ఏం చేశానో గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు.నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన నాయకులను గుర్తించి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి, బోట్ల పవన్, వేముల రాజు, నల్లబెల్లి సుదర్శన్, మండల నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్షపు ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వ నిధులదుర్వినియోగం, అవినీతికి పాల్పడుతు న్న పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలే కరులతో మాట్లాడారు. మండలంలోని కల్లెడ పంచాయతీ కార్యదర్శి నిధులలో అవినీతి అక్రమాలకు పాల్పడాడని ఎంపీడీవోకు జూలై 6న ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడన్నారు. అవినీతికి పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిపై, నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న పర్వతగిరి ఎంపీడీవో పై సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నిధులలో అవినీతి అక్రమాలకు పాల్పడిన కల్లెడ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు చేసిరోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎంపీడీవో విచారణ చేయకుం డా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం పై సంబంధిత ఉన్నతాధికా రులు వెంటనే స్పందించి విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరాధార ఆరోపణలు వచ్చాయి : సంతోష్ కుమార్, ఎంపీడీఓ

కల్లెడపంచాయతీ కార్యదర్శిపై చేసిన అవినీతి ఆరోపణలు నిరాధారమై నవని వెంటనే ఎంపిఓను విచారణకు పంపించినట్లు తెలిపారు. వాస్తవ ఆధారాలు వుంటే పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం, రామరం, కోమటిపల్లికి చెందిన 300 మందికి పైగా వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందిఈ

బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో లో ఎక్కడ లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న తరుణంలో సంక్షేమ అభివద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కషి చేయాలనీ పిలుపునిచ్చారు. అంతకముందు యూనివర్సిటీ జంక్షన్ నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి గజమాలతో ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో అరిఫ్, బుర్ర రాజేందర్, బోగే రమ, అటికం సురేందర్, పల్లేపు అశోక్, పల్లెపు కిషన్, దాట్ల బాగ్య, సంగల కిషన్, కోటగిరి సంపత్, అఖిల్, తోట రాజ్ కుమార్, వేముల క్రాంతి, వీరితో పాటు 300 మందికి పైగా ఎమ్మెల్యే గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్,జిల్లా రైతు బంధు సభ్యులు విక్టర్ బాబు, ఏర్రగట్టు గుడి చైర్మన్ లక్ష్మణ్,జిల్లా నాయకులు పోగుల రమేష్, సంగాల చిన్నా, నమిండ్ల రవీందర్,యూత్ అధ్యక్షుడు సాయి, యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పింగిలి వెంకయ్య జయంతి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ పతాక రూపకర్త పింగిలి వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా హెచ్ఎం అచ్చసుదర్శన్ పింగిలి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పింగిలి వెంకయ్య ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడని, జాతీయ పతాక రూపకర్తని అన్నారు. ఈ కార్యక్రమంలో నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడు లక్ష్మీ, నందిపాటి సంధ్య, బాపురావు, పర్వవేని జ్యోతి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

కాజీపేట ఏసీపీని కలిసిన రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ

ఇటీవల కాజీపేట ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన డేవిడ్ రాజును బుదవారం కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందులో రాజేష్‌ఖన్నా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలమకంటి దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు జన్ను సంజీవ్ ,పోగుల రాకేష్, కాజీపేట్ మండల అధ్యక్షులు కొడవటి తిరుపతి, హనుమకొండ మండల ఉపాధ్యక్షులు గిన్నారపు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకోవాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-శాయంపేట

ఆగస్టు నెలలో సదరం క్యాంపులకు హాజరు కాబోయే దివ్యాంగులు మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలోని దివ్యాంగులందరికీ ఈనెల 19న అన్ని కేటగిరీలకు చెందిన వికలాంగులకు సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంజీఎం, రీజినల్ నేత్ర వైద్యశాల అధికారులు షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ఆర్థోపెడిక్, అందత్వం, మానసిక, వినికిడి లోపం కలిగిన దివ్యాంగులందరూ సదరం క్యాంపు సద్వినియోగం చేసుకోవడం కోసం మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

పోలీసుల పనితీరు భేష్ : డీసీపీ



నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావు పేట పోలీసుల పనితీరు బాగుందని డిసిపి రవీందర్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆయన తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ సిబ్బంది టర్నౌట్ పరిశీలించి, హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల పనితీరు బాగుందని కొనియాడారు. ఫిర్యాదారులకు న్యాయం చేయాలని కఠినమైన సమయంలో ప్రజలకు సహాయం చేయడంలో, రక్షించడంలో పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ముందు వారసలో ఉండాలన్నారు. ముఖ్యంగా చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామీణ ప్రజలు ఉన్నందున వీరికి సైబర్ నేరాలు, ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, రోడ్డు రవాణా, విద్య మొదలగు విషయాలపైన అవగాహన పెంచాలన్నారు.వర్షాకాలంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పోలీసులకు సూచించారు. చెట్లు పెంచడంతో గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంన్నారు. అంతకుముందు డిసిపికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిఐ హథిరాం, ఎస్సై తోట మహేందర్, ఏఎస్ఐ లక్ష్మణ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కాజీపేట



కల్లు గీతా కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరుడు బొలగాని పుల్లయ్య 35వ వర్ధంతి సందర్భంగా కాజీపేట సోమిడి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, మెరుగు వీరస్వామి గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక చైతన్య యాత్రలో భాగంగా అమరులను యాది చేసుకుంటూ అమరుల యాదిలో ఆగస్టు 2 నుండి 18 వరకు 18 రోజులు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అమరుల యాదిలో పోస్టర్లు ఆవిష్కరించి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బుర్ర రాజన్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు జనగాని సాయికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ,సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, గీత కార్మికులు పిల్లల కుమారస్వామి, మోడం రమేష్, బొల్లేపల్లి శేఖర్, బండి కరుణాకర్, కుర్ర రవికుమార్, బుర్ర రఘువరన్, కొమరయ్య కుమార్, రాజేంద్రప్రసాద్, శ్యాం సుందర్, కృష్ణ పాల్గొన్నారు.

ఇస్లావత్ తండాలో వీధిదీపాలు ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం వర్ష కాలం దృష్టా అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు కలుగకుండా, త్వరలో తీజ్ పండుగ ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సంతోష్,గ్రామపంచాయతీ సిబ్బంది,నీల,ఎలక్ట్రిక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ కేటాయించాలి : బీఎస్ఎస్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ తక్షణమే కేటాయించాలని బిఎస్ఎస్‌జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలని గతంలో పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ జ్యోతి లకు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. మండలంలోని వాగవతలి గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం లేక చాలామందికి సమయానికి సరైన వైద్యం అందక చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన పక్క మండలాల నుండి అంబులెన్స్ రాకకోసం నిరీక్షించాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా ఉండాలంటే తక్షణమే శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో దళితనాయకులు పెంబర్తి భరత్ చంద్ర, రాజకుమార్ ,రంజిత్ రెడ్డి, మధుకర్ పాల్గొన్నారు.

ఏసీపీ డేవిడ్‌రాజ్‌ను కలిసిన టీఎన్జీవోస్



నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఏసీపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డేవిడ్‌రాజ్‌ని యూనియన్ బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్, లక్ష్మీప్రసాద్, రాజేష్ ఖన్నా, భరత్, గౌతమ్, ప్రణయ్, సుధాకర్, మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాల రైతులు ఈ ఏడాది జూన్ 18 లోపు కొత్త పట్టాదారు పాస్ పుస్తకం పొందిన వారు రైతు బీమా కు ఈనెల 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె. గంగాజమున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 14, 1964 నుండి ఆగస్టు 14, 2005 మధ్య జన్మించిన రైతులు, 18 నుండి 59 ఏండ్ల వయసు గల రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తు ఫారం, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలతో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఏవో తెలిపారు. రైతు బీమాకు ఈనెల 5 తో గడువు ముగుస్తుందన్నారు.


'గృహలక్ష్మీ'లో వికలాంగులకు రిజర్వేషన్లు హర్షణీయం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు, సొంత జాగ ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి చేసిన విజ్ఞప్తికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి జి.ఓ జారీ చేయడం పట్ల టిఆర్‌విఎస్ అధ్యక్షులు ఎండి.మున్నా బుధవారం హర్షం వ్యక్తం చేశారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట



కుటుంబ పోషణకోసం చేనేత పనిచేసిన పోషణకు సరిపడా వేతనం రాకపోవడంతో మద్యానికి బానిస కాగా, కుటుంబ సభ్యులు మందలించడంతో క్షణికావేశంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి శాయంపేటలో చోటుచేసుకున్నట్లు ఎస్సై డి. దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన వంగరి. శంకర్ (33) చేనేత పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. చేనేత పనిచే యగా వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకి సరిపోకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు అధికమయ్యాయి. రోజు మద్యం తాగుతూ ఇంటికి వస్తుండడంతో అతని భార్య శృతి, తల్లి వినోద ఎంత చెప్పిన కూడా శంకర్ ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం శంకర్ మద్యం సేవించి రావడంతో అతని భార్య, తల్లి ఇద్దరు ఇంట్లో ఇద్దరు పిల్లల్ని చూసుకోకుండా ఉంటున్నావని మందలించా రు. కుటుంబ సభ్యులు అలాగే గొడవ చేస్తుడడంతో, వారు పనికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో క్షణికావేశంలో అదేరోజు రాత్రి ఇం ట్లో ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకొని చనిపోయినాడు. శంకర్ భార్య వంగరి శృతి ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

అవార్డు గ్రహీత గురుబ్రహ్మ చారికి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

వాస్తు జ్యోతిష్య, పురోహితరత్న అవార్డు గ్రహీత గా వాస్తు శాస్త్రంలో ప్రావీణ్యత సంపాదించిన మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన మి యాపురపు గురుబ్రహ్మాచార్యులుకు బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో వాస్తు పురోహిత రత్న బిరుదుని పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు

రాష్ట్రస్థాయి కమిటీలకు క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 7వ తేదీన హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగమణి తెలిపారు బుధవారం మానుకోటలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎంపికలు చేపట్టినట్లు తెలిపారు ఈసందర్భంగా మాట్లాడుతూ అథ్లెటిక్ మీట్‌కు వచ్చిన విద్యార్థులు క్రీడాకారులు చక్కని ప్రతిభ చూపారని తెలిపారు. జావెలిన్ త్రో 100 మీటర్లు 400 మీటర్ల ఈవెంట్లో ఎంసీఏ చేసినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో పీఈటీలు రాణి, గాంధీ, వీరన్న, ధనుంజయ, శ్రీనివాస్, జ్యోతి, స్వప్నలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
గురువారం 3 ఆగస్టు 2023

వీరన్న భౌతిక గాయానికి ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మద్దినేని వీరన్న(48) అనారోగ్యంతో మరణించడంతో కీర్తి శేషులు వీరన్న పార్థివ దేహానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పూల మాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు విచారాన్ని వ్యక్తం చేస్తూ కామ్రేడ్ వీరన్నకు విప్లవ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్‌నాయక్, ఉప సర్పంచ్ వీరబోయిన కవిత-సంపత్, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, బానోత్ మంత్రియ, తోట ఉప్పలయ్య, సతీష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనబంధు' బిరుదు ప్రధానోత్సవానికి తరలిన నాయకులు

మంత్రి ఎర్రబెల్లి సేవలకు గుర్తింపు

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 'జనబంధు' బిరుదును ప్రధానం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అందజేసిన బిరుదు ప్రధానోత్సవానికి మండల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మలు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి సుదీర్ఘకాలంగా రాష్ట్ర ప్రజలకు విశిష్ట సేవలందించారు. ఆయన సేవలను గుర్తించిన శాంతి కృష్ణ సేవా సమితి మంత్రి దయాకర్‌రావుకు 'జనబంధు' బిరుదు ప్రధానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు తరలి వెళ్లిన వారిలో సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, విశ్వనాథుల జ్ఞానేశ్వరచారి, చిన్నవంగర గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్‌రెడ్డి, రాజమన్సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, మండల అధికార ప్రతినిధి బానోతు సోమన్న, రాసాల సమ్మయ్య, కాసాని హరీష్, బానోత్ చంద్రశేఖర్, నిమ్మల శ్రీనివాస్, కూతురు అనుదీప్, సమ్మయ్య, పాండు తదితరులు ఉన్నారు.

నేటి నుండి వార్మింగ్ మాత్రల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

జూలై 20వ తేదీన నిర్వహించవలసి ఉన్న డివార్మింగ్ మాత్రల పంపిణీ కార్యక్రమం భారీ వర్షాల మూలంగావాయిదా వేయడం జరిగిందని ఇట్టి కార్యక్రమం ఆగష్టు 3 వ తేది గురువారం ప్రారంభించనున్నట్లు మహబూబాబాద్ డిఎంహెచ్ఓ హరీష్ రాజ్ తెలిపారు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1-19 సంవత్సరాల వయస్సు గల 1,76,106 పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలను (అల్బెండజోల్) టాబ్లెట్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందుకోసం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలల అధికారులు మరియు ఇతర సంబంధిదిత అధికారుల సహకారంతో చేయడం జరిగిందని తెలిపారు పాస్‌ఫొటోఉంది.

టీచర్ల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి. టీపీటీఎఫ్

నవతెలంగాణ-నరసింహులపేట

నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని కౌసల్యదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయున్ని దంతాలపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల రామానుజపురంకి కేటాయించారు. మండలాన్ని యూనిట్‌గా చేసుకుని అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలలో కేటాయించాలి. ఒక మండలం నుండి ఇంకో మండలానికి సర్దుబాటు చేయడానికి వీలులేదు అయినప్పటికీ నిబంధనలను అతిక్రమిస్తూ మండలాల పరిధి దాటి చేపట్టిన టీచర్ల సర్దుబాటును రద్దు చేయాలి. కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించకుండా అధికారులు వారి ఇష్టారీతిన ఉపాధ్యాయులను పిల్లలు లేని పాఠశాలకు, పిల్లలు తక్కువగా ఉన్న పాఠశాలకు ఉపాధ్యాయుల కోరిక మేరకు డిప్యుటేషన్లను ఇవ్వడం జరిగింది. ఈఅక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని టీపీటీఎఫ్ నరసింహులపేట మండల శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేనిచో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వీటిని రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని తెలిపారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

చదవులలో కాషాయ కరణను ప్రేరేపించే విధంగా ఉన్న జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఛలో రాజ్‌భవన్‌లో అరెస్టులను ఖండిస్తూ బుధవారం కురవి మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జ్యోతి బసు మాట్లాడుతూ ఈజాతీయ విద్యా విధా నం అమలు చేస్తే ప్రభుత్వం చేతుల్లో విద్య మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళుతుం దన్నారు. అలగే యూనివర్సిటీలన్ని కూడా ఆదాని, అంబానీలకు కట్టబెట్టాడానికి ఈవిద్యా విధానాన్ని తీసుకోవచ్చారన్నారు. ఈదేశంలో ఈ విద్యా విదానాన్ని మేధా వులు వ్యతిరేకిస్తున్నా బీజేపీ ప్రభుత్వం సొంత ప్రయోజనాల కోసం అమలు చేస్తుందన్నారు. కావున దేశానికి ప్రమాదకరమైన ఈజాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరెందర్ , నిమ్మిశెట్టి మురళి నాయకులు మహేష్, వినయ్, మనోజ్, యశ్వంత్‌లు పాల్గొన్నారు.

అప్లై చేసిన పెన్షన్లు ఇవ్వని చేతకాని ప్రభుత్వం

రూ.4,116 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గు చేటు

నవతెలంగాణ-నరసింహులపేట

అప్లై చేసిన పెన్షన్లను ఇవ్వని చేతకాని ప్రభుత్వం సిగ్గుచేటని మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లా డుతూ రాష్ట్రం లో పెన్షన్లు అప్లై చేసి ఉన్న వారు లక్షల్లో ఉన్నారు. వారికి పెన్షన్లను ఇవ్వక ఉన్న పెన్షన్లను ఎన్నికలు సమీ పిస్తున్న నేపథ్యంలో ఓట్లు దండుకోడానికి రూ.వెయ్యిని పెంచి మరోమారు మోసం చేయడానికి ప్రయత్నాలు చేయడం సిగ్గు మాలిన చర్య అన్నారు. ప్రజల ఒదరూ ప్రభుత్వం మీద వ్యతిరేకతతోఎప్పుడు ఎన్నికలు వస్తాయా కెసిఆర్ ఎప్పుడు గద్దె దింపుదామ అని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. గతంలో పెన్షన్ ఇవ్వాలి, వృద్ధులను, వితంతువులను ఆదుకోవాలని ఆలోచన చేసి పెన్షన్ అనే పథకాన్ని మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్నది కాంగ్రెస్ దెబ్బతో బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నలంద పాఠశాల యాజమాన్య లోపమే బస్సు బోల్తాకు కారణం..

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని శ్రీనలంద పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో 30 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిందని, వెంటనే శ్రీనలంద పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి బస్సును సీజ్ చేయాలని ఎస్సీ జన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంతం విజయేందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్‌మహర్‌లు బుధవారం మండల విద్యా వనరుల కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకునే విధంగా త్వరలో దళిత బహుజన విద్యార్థి సంఘాలతో, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి నలంద పాఠశాలపై భవిష్యత్తు ఆందోళన కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు.

డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని రామచంద్రాపురం పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు కోరారు. పాఠశాలలో పీఎస్ స్థాయి 48 పిల్లలు, యుపీఎస్ స్థాయి 14 పిల్లలు మొత్తంగా 62 మంది పిల్లలు, ఎనిమిది మంది టీచర్స్ ఉన్నారని, ఊరు, చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతోమంది పిల్లలు ఆపాఠశాలలో 6వ తరగతి, 7 వ తరగతి చదువుతున్నారని తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉంటుందని, కానీ వారి పాఠశాలలో 62 మంది విద్యార్థులు, హైస్కూల్‌లలో లేనటువంటి విధంగా వారి పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు జాయిన్ అవుతుంటారని, అలాంటిది వారి పాఠశాల నుంచి నలుగురు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించడం చాలా విచారకరమని పేర్కొన్నారు. నలుగురు టీచర్స్ 7వ తరగతి వరకు అన్నీ సబ్జెక్ట్‌లు, పిల్లలకు ఎలా న్యాయం చేయగలరో చెప్పాలని, దీనిని వారు పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు, ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈడిప్యూటేషన్లను రద్దు చేయాలని వారు కోరారు.

వరద నష్ట పనులను చేపట్టేందుకు సమగ్ర నివేదికలు అందించాలి

సమీక్షలో మంత్రి సత్యవతిరాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



భారీ వర్షాల వరదలకు జరిగిన నష్టాన్ని అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పనులు చేపట్టేందుకు సమగ్ర నివేదికలు అందించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశు సంక్షేమ శాఖా సత్యవతి రాథోడ్ ఆదేశించారు. బుధవారం ఐడిఓసీలోని స్టేట్ ఛాంబర్‌లో భారీ వర్షాల వలన జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి మంత్రి సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు, పొంగిపొర్లిపోవడం నదులు ఉధృతంగా ప్రవహించి వ్యవసాయం, రహదారులు, విద్యుత్తు శాఖలకు జరిగిన నష్టాన్ని సరి చేసుకునేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నివేదికలను రూపొందించాలన్నారు. నివేదికలు రెండు రకాలుగా అందించాలన్నారు. మొదటిది తాత్కాలిక పనులకు, రెండవది శాశ్వత పనులకు చేపట్టేందుకని తెలియ చెప్పారు. వరదల వలన సంభవించిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రణాళికపరంగా నివేదికలు రూపొందించాలన్నారు. 1989లో ఇంతటి వరద బీభత్సాన్ని ప్రత్యక్షంగా చూసామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ భారీ వర్షాలకు జిల్లాలో అపార నష్టం వాటిల్లిందన్నారు. సుమారు 60 రహదారులు దెబ్బతిన్నాయన్నారు అందులో 35 రోడ్లు భవనాల శాఖవి కాగా మరో 20 పంచాయతీరాజ్ శాఖవి ఉన్నాయని ఐదు గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్నాయన్నారు. 193 ఇండ్లు పాక్షికంగా నష్టం కలిగించగా 27 ఇండ్లు పూర్తిగా కూలిపోయాయన్నారు. 5 వేల ఎకరాలు వరద ముంపుకు గురికాగా అందులో మూడున్నర వేల ఎకరాలు ఇసుకమేట వేసినట్లు వివరించారు. మొత్తంగా రూ.40 కోట్ల నష్టం వాటిల్లినట్లు చెప్పారు. తెగిపోయిన రహదారులను పునరుద్ధరించామని, 24 రహదారులకు మరమ్మత్తులు చేపట్టామన్నారు. 1590 చెరువులలో కేవలం 6 చెరువులు మాత్రమే నిండలేదని మిగిలిన అన్ని చెరువులు పూర్తిగా నిండాయన్నారు.విద్యుత్ శాఖ పరంగా 700 పోల్స్ 94 డిటిఆర్ కండక్టర్స్ వైర్స్ దెబ్బతిన్నట్లు చెప్పారు. వరదలకు ఇబ్బందులు పడుతున్న వారికి 13 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి 400 మందికి రక్షణ భోజనం వసతి కల్పించామన్నారు.కే ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ముందుగా రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఇసుక మేటలు తొలగించాలని, వ్యవసాయ సేద్యానికి అనువుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వరదలకు గురైన బంధంకుంట గురించి ప్రస్తావిస్తూ ఇండ్లల్లోకి నీళ్లు వచ్చాయని, లోతట్టు ప్రాంతాలలో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వరాదన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు డ్రైన్స్, రోడ్స్‌కు పక్కా ప్రణాళిక ఉండాలన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ భావితరాలు వరదలకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ శాఖ పనితీరు సమర్థవంతంగా ఉందని పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. జిల్లాలో జరిగిన వరద నష్టంపై నివేదికలు ప్రజాప్రతినిధులకు అందించాలన్నారు. వరద నష్టం పనులతో సమయం, నిధులు వృధా అవుతున్నాయని, పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ అవసరమన్నారు. ఈసమీక్ష సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుకు డిమాండ్ వృత్తికి భద్రత.. అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పల్లె రవి కుమార్ గౌడ్, ట్యాడీ కార్పొరేషన్ చైర్మన్



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీతకు డిమాండ్ వృత్తికి భద్రత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, కల్లు గీతలో గీత కార్మికుల సమస్యలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఇటీవల వృత్తి ప్రమాదంలో గాయపడ్డ కల్లు గీత కార్మికుడు కుర్రేముల మధుసూధన్‌కి ట్యాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణలు తక్షణ సహాయంగా రూ.15000 చెక్కు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుకు డిమాండ్, వృత్తి రక్షణ, వృత్తి అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి జిల్లా కార్యదర్శి బాల్నే వేంకట మల్లయ్య రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ జిల్లా కమిటీ సభ్యులు బస్వాగాని మహేందర్ వెంకటేష్ సొసైటీ అధ్యక్షులు కొయ్యడ రామలింగం కొయ్యడ చంద్రయ్య కోయ్యాడ చిన్న సోమయ్య అంబాల యాదగిరి బెల్లంకొండ సోమనాథం కొయ్యడ నరసయ్య కరెముల రఘు లక్ష్మీనారాయణ కోతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు తక్షణ సాయం అందించాలి : టీడీపీ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు తక్షణ సాయం అందించాలని, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని టీడీపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పుట్ట రజనీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి భాదితులకు తాము అండగా ఉంటామంటూ బాధితులకు భరోసా కల్పించారు. ఇటీవలి వరదలకు నిరాశ్రయులై, ప్రమాదవశాత్తు మరణించిన బాధిత కుటుంబాలకు 25కిలోల బియ్యం, నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, ఇళ్ల కోల్పోయిన వారికి పక్కా ఇళు కట్టించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, వాతావరణశాఖ హెచ్చరించినా ప్రభుత్వానికి వినబడడంలేదా? కనీసం ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరద బాధితులకు అండగా నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుట్ట రజనీకాంత్, టీఎన్‌ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యంగౌడ్, వరంగల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చొల్లేటి క్రిష్టారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బత్తిని ఎల్లయ్యగౌడ్, మోహన్‌నాయక్, కలకోట రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు చెరుకు సైదులు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మృతిచెందగా ఆయన కుటుంబానికి గీత కార్మిక సొసైటీ ద్వారా మంజూరైన రూ.25వేలను బుధవారం కల్లుగీత కార్మిక సొసైటీ చైర్మన్ పల్లె రవి బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. ఈసందర్భంగా కల్లుగీత కార్మిక సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ గీత కార్మికులందరూ వృత్తిపరంగా జాగ్రత్తలు వహించాలని, కల్లుగీత కార్మికులకు వర్తించాల్సిన హక్కులన్ని ప్రభుత్వం ద్వారా కొట్లాడి బాధిత కుటుంబాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక మండల సొసైటీ అధ్యక్షులు శ్రీశైలంగౌడ్‌తో పాటు గీత కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కొడకండ్ల

మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సుధగాని నరసయ్య భార్య సుదగాని నరసమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా ఆమె భౌతికగాయానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించి ఆకుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆకుటుంబానికి అండదండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, మండల యూత్ అధ్యక్షులు వలబోజు రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కప్పల రంగయ్యతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం మండల కేంద్రంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఎంఈఓ పూల్ చంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు గణేష్, అబ్దుల్ కలాం, రేవంత్, కృష్ణ, కళ్యాణ్, భారత్, రామారావు, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

కేంద్రం ప్రభుత్వం తీసుకోవచ్చిన జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో రాజ్ భవన్ సందర్భంగా అరెస్టు చేయాడాన్ని నిరసిస్తూ బుధవారం తొర్రూర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కార్యదర్శి అమీర్, నాయకులు ప్రవీణ్, అఖిల్,వినయ్, మహేష్, ప్రమోద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన అవకతవకలు సవరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలలో మిగులుగా ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేయడంలో అనేక అక్రమాలు జరిగాయని వాటిని వెంటనే పున:పరిశీలన చేసి సవరించాలని టీయస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ జిల్లా విద్యా శాఖాధికారిని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

ములుగు సహాయార్థం వస్తువులు అందజేత



బాధితులకు 50 వేల వస్తువుల పంపిణీ

మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి సురేష్

నవతెలంగాణ-బయ్యారం

ఇటీవల పది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లా ఏటూరు నాగారంలోని కొండాయి, దొర్ల, మొరంచపల్లి గ్రామాలు నీట మునగడంతో అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలను చూసి మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సత్తుపల్లి ఎన్నికల కో-ఆర్డినేటర్ వడ్లమూడి సురేష్ వరద బాధితుల సహాయం కోసం రూ.50 వేల విలువ గల చీరలు, బ్లాంకెట్స్, లుంగి, టవల్స్ వస్తువులు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నిత్యవసర వస్తువులు వరద బాధితులకు పంపిణీ చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్కకు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ఇంతటి కష్ట కాలంలో వరద బాధితులకు అండగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గుండాబత్తుల కనకరావు, సీతారామయ్య, తీగల వెంకటయ్య, అంబటి సిద్ధార్థ, శివ భారత్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, కిమ్స్ హాస్పిటల్ ఖమ్మం, ప్రభుత్వ ఆసుపత్రి మహబూబాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలోని ఎటీ ఫంక్షన్ హాల్‌లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెగా హెల్త్ క్యాంప్ కి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బంది వైద్య పరీక్షలను పరిశీలించారు.ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి బ్లడ్, షుగర్ పరిక్షలు, ఈసిజి, 2 డీకో, బిఎమ్ఐ(బాడీ మాస్ ఇండెక్స్) పరీక్షలు నిపుణులైన వైద్యులతో నిర్వహించడంతో పాటు సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, ఐఎంఎ టీమ్ మహబూబాబాద్ డాక్టర్ బి.మధుసూదనరావు, అధ్యక్షులు డా బి.జగదీశ్వర్, కార్యదర్శి ఎస్.సురేందర్, కోశాధికారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా వ్యతిరేక క్వాకరీ సభ్యులు డా. జె.ప్రమోద్‌రెడ్డి, డాక్టర్ అనిల్ గుప్తా, డాక్టర్ సిహెచ్.దేవి రెడ్డి, డాక్టర్ కోమల్, డా. బి.రూప్ లాల్ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి లంబాడీ అన్నదమ్ముల మధ్య గొడవలు సృష్టించవద్దు

నవతెలంగాణ-బయ్యారం

గిరిపుత్రులైన ఆదివాసి లంబాడీల మధ్య గొడవలు సృష్టించాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని తద్వారా తెలంగాణలో అధికారంలోకి రావాలని, అందులో భాగంగానే ఎంపీ సోయం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితాల నుండి తొలగించాలని కుట్ర పన్నారని, ప్రశాంతంగా కలిసిమెలిసి ఉంటున్న గిరిజనుల మీద ఘర్షణకు తెర లేపారని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవినాయక్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్ మారణ హోమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ మణిపూర్ తరహా లాంటి ఘర్షణకు సృష్టిస్తామని చెప్పడానికి తీవ్రంగా సేవాలాల్ సేన ఖండిస్తుందని తెలిపారు. తెలంగాణలో ఎలాంటి గొడవలు కాకుండా పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు విక్రమ్ నాయక్, వినోద్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ సరే.. డీఎస్సీ ఎప్పుడు..?

ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి: టీపీటీఎఫ్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఒకే ఒక డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశారని, ఇప్పటికీ రాష్ట్రంలో పాఠశాల విద్యలో 20 వేల ఖాళీలు ఉన్నప్పటికీ డీఎస్సీ నిర్వహి ంచకుండా నియామకాలు చేయకుండా కేవలం టెట్‌లు మాత్రమే నిర్వహించి ఉపాధ్యాయ అర్హత కలిగిన నిరుద్యోగులను మభ్యపె డుతుందని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వం విద్యా ప్రమాణాలు పడిపోవడానికి కారణమవుతుందన్నారు. 1994 నుండి 2012 వరకు 9 డిఎస్సీలు నిర్వహించిందని, సగటున ప్రతి రెండు సంవత్సరాలకు ఒక డీఎస్సీ నిర్వహించి ఖాళీలను భర్తీ చేశారన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభు త్వం 9 ఏళ్ళుగా కేవలం ఒకే ఒక డీఎస్సీ నిర్వహించిందని, ప్రభుత్వం వెంటనే డిఎ స్సీ నిర్వహించి ఖాళీలను భర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజు, కారదర్శి లక్ష్మయ్య, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట అంగడి అభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులు కేటాయించి అంగడిలోని నీటి గుంతలు పూడ్చి గొర్రెల కాపరులు, వ్యాపారులకు తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, విశ్రాంతి కోసం రేకులషెడ్లు, జీవాలకు నీటితొట్లు, వాహనాల కోసం దక్క ఏర్పాటు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జనగాం జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు డిమాండ్ చేశారు. బుధవారం జీఎంపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా ప్రతినిధి బృందం నర్మెట్ట అంగడిని సందర్శించి గొర్రెల మేకల పెంపకందారులు, చిరు వ్యాపారులను అంగడిలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కన్నెబోయిన బాలరాజు మాట్లాడుతూ జిల్లాలో అంగళ్లను రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆదరణ కరువై అనేక అంగళ్లు మూతపడున్నాయన్నారు. నర్మెట్ట అంగడి కోసం స్థానిక పంచాయతీ పాలకవర్గం సరైన స్థలం కేటాయించకపోవటం వల్ల అంగడి అభివృద్ధికి నోచుకోవడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగడిల అభివృద్ధికై నిధులు కేటాయించాలని, సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు వేల్పుల రాజు, మండల గౌరవ అధ్యక్షులు పీఎసీఎస్ వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, నక్కల రాజు, శ్రీపతి కుమార్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిహారం దేవుడెరుగు.. పట్టింపులేదాయే

నవతెలంగాణ-రఘునాథపల్లి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోవడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని, రైతుల పరిహారం దేవుడెరుగు.. ప్రజలపై పట్టింపులేదాయేనని ఏఐసీసీ నాయకులు డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ ధ్వజమెత్తారు. మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అంతటా వారం రోజులుగా కురుస్తున్న విపరీతమైన వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి, పంట నష్టమే కాకుండా వరదల్లో కొట్టుకుపోయి చనిపోయిన, ఆచూకీ లభ్యం కాక, మరోవైపు రహదారులు ధ్వంసమై ప్రజలు రాకపోకల అంతరాయం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈక్రమంలో నియోజకవర్గ పరిధిలో అనేక చోట్ల పర్యటించినట్లు తెలిపారు. ఈఅస్తవ్యస్తమైన పరిస్థితులకు అధికార బీఆర్ఎస్ నిర్లక్ష్యమే ఇందుకు కారణమన్నారు. వర్షం తగ్గిన తర్వాత కూడా అధికార ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నష్టపోయిన ప్రాంతాలకు వెళ్లకుండా పరిశీలించకుండా తక్షణ చర్యలు చేపట్టకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత కాంగ్రెస్ పాలనలో నిర్మించిన రోడ్లు ఉన్నాయని, కొత్తగా వేసిన రోడ్లు ఏమి లేవన్నారు. కుర్చపల్లి, మల్లంపల్లి, గోవర్ధనగిరి గ్రామాల్లో కల్వర్టులు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, కల్వర్టులు ఎత్తు పెంచాలని, ప్రజలకు ఎంతో చేశామని గొప్పగా చెప్తున్న అధికార నాయకులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ అధ్యక్షులు కండ్లకోల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొన్నే మల్లయ్య, యూత్ నాయకులు మల్లికార్జున స్వామి, నాగేష్, కంజర్ల పోచయ్య, వినేష్, జోగు చింటు, తదితరులు పాల్గొన్నారు.

వృత్తికి గౌరవాన్ని తెచ్చే వారిగా ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వత్తికి గౌరవాన్ని తెచ్చే వారిగా ప్రతీ ఉద్యోగి ఉండాలని స్టేషన్ ఘన్ పూర్ రెవెన్యూ డివిజన్ అధికారి వి.రామ్మూర్తి అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ తహశీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ బదిలీపై మేడ్చల్ జిల్లాకు వెళ్తున్న క్రమంలో సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తోటి ఉద్యోగులు వారితో కలిసి చేసిన సేవలు పంచుకున్నారు. ఈప్రాంతంలో విధి నిర్వహణ ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పూల్ సింగ్ కతజ్ఞతలు తెలిపారు. అనంతరం తహశీల్దార్‌ను జ్ఞాపిక, శాలువాతోసిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డీటీ విజయ్ కుమార్, ఏఓ క్రాంతి, ఆర్ఐ లు అర్జున్, రవీందర్, సిబ్బంది రాము, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వ అధికారులు పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ పేదల సమావేశం జరిగింది. ఈసమావేశంలో వీరయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రెక్కల కష్టం మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, అయోధ్య గ్రామంలో రోజు కూలి రూ.200 ఇస్తున్నారని జిల్లా వ్యాప్తంగా కూడా 200 నుండి 300 మాత్రమే కూలీలకు వేతనాలు అందుతున్నాయని, దీంతో వ్యవసాయ కార్మికులు పెరిగిన నిత్యవసర సరుకులను కొనలేక అర్థాకలితో జీవనం గడుపుతున్నారన్నారు. 57 సంవత్సరాలు పైబడిన వారందరికీ నెలకు రూ.5000 పెన్షన్, వ్యవసాయ కార్మికులకు కూలి బంధు, కూలి బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి చేపూరి గణేష్, వ్యవసాయ కార్మికులు పబ్బతి లచ్చుమ్మ, కాంపాటి చిన్న ఉప్పమ్మ, వడ్డే యుద్దమ్మ, పెదబోయిన కలమ్మ, భూక్య శాంత, వెంకటమ్మ, ఎల్లమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 4న కార్మిక గర్జనకు జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఆగస్టు 4న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరుగు కార్మిక గర్జనను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో సిమెంటు, ఐరన్ ఎగుమతి హమాలీల తో కార్మిక గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం 28వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా తొర్రూరు మున్సిపల్ కార్మికులు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాడియా బీకు, ఎస్కే పాషా, వెంకన్న, సాయిలు, శ్రీను, పుల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

రెండు సంవత్సరాలుగా ఎమ్మార్వోగా విధులు నిర్వహించి బదిలీలో భాగంగా భద్రాది కొత్తగూడెం జిల్లాకు వెళుతున్న ఎమ్మార్వో రామకృష్ణ వరప్రసాద్‌కు బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకన్న, సిబ్బందిలు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నేను ఎక్కడికి వెళ్లినా నావంతు సహకారం ఉంటుందన్నారు.

సర్వం కోల్పోయాం ఆదుకోండి ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్లెంకుంట,పివినగర్,కుంభంపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మానేరు పరివాహక ప్రాంతాల్లో సుమారు 800 ఎకరాల పొలాల్లోకి బ్యాక్ వాటర్ వరదలు వచ్చి బంగారు పంటలు పండే పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సర్వం కోల్పోయామని ఆదుకోవాలని మహిళ రైతులు కన్నీరు మున్నీరయ్యారు. స్థానిక ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ,మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కొయ్యూర్ ఉప సర్పంచ్ కొండూరి మమత తోపాటు 50మంది మహిళ రైతులు ఇసుక మెటలు పెట్టిన పొలాలను బుధవారం పరిశీలించి కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బంగారు పంటలు పండే సస్యశ్యామలంగా ఉన్న పొలాల్లో 5 నుంచి 10 ఫీట్ల ఇసుక మెటలు పెట్టాయని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ పార్మర్లు, కరెంట్ మోటార్లు, విద్యుత్ వైర్లు కొట్టుకపోయి సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరంలో ఇసుక మేటలు తొలగించాలంటే కనీసం రూ.50 వేల ఖర్చు అవుతుందని అన్నారు. దీనికి తోడుగా మోటార్లు, విద్యుత్ సామగ్రి అదనంగా ఖర్చు పెట్టిన ఈ సంవత్సరం పంటలకు నోచుకోవని చెప్పారు. మానేరుపై ప్రభుత్వ, ఇరిగేషన్ అధికారుల అనాలోచిత విధానంతో చెక్ డ్యామ్ లు నిర్మాణాలు చేపట్టడమే ఇందుకు కారణమన్నారు. చెక్ డ్యామ్ లకు ఇరువైపులా 500 మీటర్ల మేర కరకట్టలు కట్టి ఉంటే బ్యాక్ వాటర్ వరదలు రాకుండా ఉండేవన్నారు. ప్రతి రైతుకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు. ఇసుక మెటలు తీయడానికి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారంతోపాటు కరెంట్ స్తంభాలు,మోటార్లు, ట్రాన్స్ పార్మర్లు, వైర్లు అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఫోరం లేక వీగిపోయిన అవిశ్వాసం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిషత్తుర్యాలయంలో బుధవారం ఎంపీపీ పై అవిశ్వాసం ఆర్డీవో రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించగా సభ్యులు ఎవరు హాజరు కాలేకపోవడంతో ఎంపీపీపై ప్రవేశపెట్టిన అవిశ్వాసంవీగిపోయింది. ఉదయం11 గంటల నుండి12 గంటల వరకు సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎంపీపీ పైట్టిన అవిశ్వాసం వీగిపోయినట్టు విలేకరులకు తెలిపారు. ఆమె వెంట స్థానిక ఎంపీడీవో రవీందర్‌నాథ్ ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కస్తూర్బా హాస్టల్‌లో బుధవారం మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీమ్ ఇన్‌చార్జి శ్రీలత, టీం సభ్యులు డబ్ల్యుహెచ్‌సీ దేవేంద్ర, హెచ్‌సీ సాజిద్, పీసీ నరేశ్, ఇర్ఫాన్ పాల్గొని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురికావద్దని, ఎవరైనా సైబర్ నేరాల బారీన పడితే 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు.

రైతు బీమా పథకంలో చేరాలి

ఆగస్టు 5 చివరి తేదీ : జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ- ములుగు

కొత్తగా పాసుబుక్‌లు వచ్చిన రైతులు వెంటనే సమీప వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి నామిని, పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డుతో నమోదు ఫారం నింపి రైతు భీమా పథకంలో చేరాలని జిల్లా వ్యవసాయ అధికారి కేపే గౌస్ హైదర్ బుధవారం విలేకర్లకు తెలిపారు. కొత్త రైతులు ఈ సంవత్సరం జూన్ 18 నాటికీ ధరణి డేటా ప్రకారం కొత్త భూమి పాస్ బుక్కులు పొంది ఉండాలన్నారు. జూన్ 18 తరువాత భూమి పాసుబుక్ వచ్చిన వారు అనర్హులనీ అన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్యలో ఉండాలని, తేదీ 1964 ఆగస్టు 14 నుంచి 2005 ఆగస్టు 14 మధ్య జన్మించి ఉండాలన్నారు. అర్హులైన కొత్త రైతులు వెంటనే మీ భూమి పాసుబుక్ జిరాక్స్ కాపీ,మీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, మీ నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌తో మీ వ్యవసాయ విస్తరణ అధికారుల్ని సంప్రదించాలన్నారు. గ్రామంలో లేని రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వారు రైతు భీమాలో చేరకుంటే బీమా వర్తించదన్నారు.

పత్తి సాగులో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

అధిక వర్షాల అనంతరం పత్తి సాగులో తగు జాగ్రత్తలు పాటించాలని మహా ముత్తారం ఏవో అన్నారు. బుధవారం పత్తి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పంటలో తెగుళ్ల నివారణకు ఆక్సి క్లోరైడ్ 500 గ్రాములు ల స్ట్రెప్టో సైక్లింగ్ లేదా మైసిన్ 20 గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్ 500 గ్రాములు లేదా శ్రేష్టో సైక్లింగ్20 గ్రాములు కార్బండ జిమ్ , ఒక ఎకరా పత్తి చేనులో పిచికారి చేసుకోవాలి. మొక్కల్లో వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు పటాస్ ఎరువును నేల ద్వారా వేసేటప్పుడు ఎకరానికి 10 కిలోలు ఇతర ఎరువులతో కలిపి వాడాలన్నారు. లేదా పోటాష్ ఉన్న నీటిలో కరిగే ఎరువులు 13-0-45లేదా 19:19:19లేదా వంటి వాటిని పై పాటుకు పిచికారి చేయాలని మహా ముత్తారం ఏవో సతీష్ తెలిపారు.

హైకోర్టు తీర్పు మేరకే హాజరు కాలేకపోయాం

ఎంపీటీసీల సంయుక్త ప్రకటన

నవతెలంగాణ-మహదేవపూర్

వరంగల్ జిల్లా గీసుకొండ మండల అధ్యక్ష అవిశ్వాస తీర్మానంపై ఇటీవల ఇచ్చిన హైకోర్టు తీర్పు కారణంగానే తాము బుధవారం మహాదేవపూర్ మండల పరిషత్ లో జరిగిన అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు ఎంపిటిసిలుబుధవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 ప్రకారం ఆర్డీఓకు అవిశ్వసం ఇచ్చే అధికారం ఉంది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా పాత చట్టం రద్దు చేయబడింది. రాష్ట్ర పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం కొత్త రూల్స్ రూపొందించబడలేదని అన్నారు. కొత్త చట్టం 2018 ప్రకారం ఫారం - వి జారీ చేయడానికి రెవెన్యూ డివిజనల్ అధికారికి నిర్ణీత అధికారం ఉందా లేదా అనే విషయంలో స్పష్టత లేదని హైకోర్టు అభిప్రాయపడిందని అన్నారు. ఈ నేపథ్యంలో తాము బుధవారం జరిగిన అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదని వారు స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో, 19.07.2023 తేదీన తదుపరి చర్యలపై కోర్టు స్టే ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ అవిశ్వస సమావేశానికి హాజరు అయితే మళ్ళీ అవిశ్వస తీర్మాణానికి పెట్టేందుకు అర్హత కూలిపోతామని హాజరు కాలేదని, మళ్ళీ గౌరవ హైకోర్టు, ప్రభుత్వం నుండి సరైన స్పష్టత వచ్చినాక అవిశ్వస తీర్మాణానికి వెళ్తామని వెల్లడించారు.

వరద బాధితులకు అన్నదానం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి పాఠశాలలో పునరావాస కేంద్రంలో సేవియర్ చర్చ్ మినిస్ట్రీ కర్కపల్లి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పొట్ల నగేష్ పాస్టర్ అబ్రహం సంఘముఖి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్ల కిష్టయ్య.వేల్పుగొండ మహేందర్. వాసాల కుమార్ .జీడి రాజకుమార్. వేముల శ్రీకాంత్ .అంబాల సుధీర్. తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో బాధితులకు సహాయం

నవతెలంగాణ-గణపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ ఆదేశాల మేరకు బుధవారం టిడిపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొరంచపల్లి వరద బాధితులకు సహాయం చేశారు. 300 వరద బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, దుప్పట్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఘనపురం మండల అధ్యక్షులు రాజ పురోహిత్ గణేష్ పాల్గొన్నారు.

నేడు జిల్లాలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

నేడు జిల్లాలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జిల్లాలో నేడు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో తీవ్రమైన వర్షాల దృష్ట్యా 20 జూలై 2023 న జరగవలసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం వాయిదా పడి నేడు నిర్వహిస్తున్నట్లు అప్పయ్య విలేకరులకు తెలిపారు. జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ములుగులోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో లాంఛనంగా ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ కేంద్రాలలో, ప్రాథమిక పాఠశాలలో, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, హై స్కూల్ లలో, జూనియర్ కాలేజీలలో, డిగ్రీ కాలేజీలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగినటువంటి వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఒకటి నుండి రెండు సంవత్సరముల వయసు కలిగిన పిల్లలకు అర ట్యాబ్లెట్ లేదా రెండు వందల మిల్లీగ్రాములు, రెండు సంవత్సరముల నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగినటువంటి పిల్లలకి 400 మిల్లీగ్రాములు లేదా పూర్తి టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.దీనికి లైన్ డిపార్ట్మెంట్ లందరూ కూడా అంగన్వాడీ సిబ్బంది, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యాశాఖ, ఉపాధ్యాయులు, లెక్చరర్లు అందరూ సహకరించాలని కోరారు.



ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్ తీసుకోవడం వలన పిల్లలలో నులిపురుగుల నిర్మూలన జరుగుతుందని , రక్తహీనత జబ్బు రాకుండా నివారిస్తుందని తెలిపారు. జిల్లాలో మొత్తం పిల్లలు 19 ఏండ్ల లోపు వయసు కలిగిన పిల్లలు 73, 244 మంది ఉన్నారని వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా తప్పిపోయిన పిల్లలకి మళ్లీ ఆగస్టు 10వ తేదీన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,వైద్య సిబ్బంది అందరూ సిద్ధంగా ఉన్నారని, వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు, ఐఇసి మెటీరియల్ తో కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కండ్లకలక వ్యాధితో ఉన్న పిల్లలకు కూడా ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని, వారు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుని సంప్రదించాలని తెలిపారు. ఎవరైనా కండ్ల కలక తో బాధపడితే వారికి కొంచెం దూరంగా ఉండాలని అన్నారు. తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కళ్ళకలక ఉన్నట్లయితే కళ్లద్దాలు వాడటం చాలా అవసరమని తెలిపారు. కండ్ల కలక జబ్బు బారిన పడినవారు ఐసోలేషన్ పాటించాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది అందరూ ఈ కనీస జాగ్రత్తలు పిల్లలకు తెలియజేయాలని సూచించారు.

విద్యాశాఖ డైరెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టిఎల్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా వారిని అనుమతించకూడదని గత ఐదు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఒక సర్క్యులర్ను జారీ చేశారనీ గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో ఉన్న మీడియా, విద్యార్థి సంఘాలు నిరంతరం విద్యారంగ సమస్యలపై గలమెత్తి పోరాడుతుంటే కావాలనే కక్షగట్టి అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ఇలాంటి ప్రకటనలు చేయడం సరికాదు అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే



విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. మీరు నిజమైన విద్యాశాఖ అధికారులు అయితే ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.ఈ తెలం గాణ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ డైరెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధతం చేస్తామని ఈ సందర్భంగా వారు అధికారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వివేక్, రాంప్రసాద్, వుపాధ్యక్షుడు రాజేష్, సహాయ కార్యదర్శి ప్రకాష్, కమిటీ సభ్యులు నితిన్, శివ, వంశి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

దాతలు ఇచ్చినవి వినియోగించుకోవాలి

జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

దాతలు ఇచ్చిన ఏ వస్తువునైనా భద్రంగా ఇంటి అవసరాలకు ఉపయోగించుకోవాలని జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తెలిపారు . మండల కేంద్రంలో బుధవారం స్థానికులైన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ఐదు లక్షల 50 వేల విలువగల దుస్తులు, ఇంటి పై కప్పే విలువైన తాటిపత్రులను వరద బాధితుల కోసం తీసుకొచ్చారు. గిరిజన భవన్ లో పునరావాసం పొందిన 250 కుటుంబాలకు సరిపడా వస్తువులను తీసుకురాగా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఐటీడీఏ పీవో అంకిత్ లు వరద బాధితులకు వస్తువులను అందించారు. దాతలు ముందుకు వచ్చి బాధితులకు అవసరమయ్యే వస్తువులను అందిస్తున్నందుకు నాగజ్యోతి వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయకులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ నేను కూడా ఏటూరునాగారం నివాసి నేనని వరదలు వస్తే ఆ పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలుసు అన్నారు. ప్రతి సంవత్సరం వచ్చే వరదలకు చాలామంది ప్రజలు పరిస్థితి గందరగోళంగా



మారుతుందని తెలిపారు. కొండాయి గ్రామంలో వరదల్లో ఎనిమిది మంది చనిపోవడం చాలా విషాదకరమని ఆ కుటుంబాలకు ఆ లోటును ఎవరు తీర్చలేరన్నారు. అలాంటి సమయంలో ఇండ్లు కూలిపోయి ఇంట్లో ఉన్న వస్తువులు కొట్టుకుపోయి ఆ కుటుంబాలకు ఏం చేయాలో తెలియక సతమతమవు తుంటారని అన్నారు. బాధితులకు నా వంతు సహాయంగా కొన్ని వస్తువులను అందించాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి ఐటీడీఏ ఏవో రఘు, గోవిందరావుపేట జడ్పిటిసి హరిబాబు ,మంగపేట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు హబీబ్ ఖాన్, కాకులమర్రి ప్రదీప్ రావు, భాస్కరరావు, మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థి గర్జన సభను విజయవంతం చేయండి

బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి ముఖేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 8న హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే బహుజన విద్యార్థి గర్జన సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జ్ పసులాది ముఖేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ లో బి వి ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్ అధ్యక్షతన జరిగిన బహుజన విద్యార్థి గర్జన సభా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఎస్ పి ములుగు జిల్లా ఇంచార్జ్ పసులాధి ముఖేష్ హాజరై మాట్లాడారు.ఈనెల 8వ తారీఖున హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన విద్యార్థి గర్జన సభను నిర్వహించడం జరుగుతుందనీ ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నారని అన్నారు. కావున ఏ విధంగానైతే తెలంగాణ ఉద్యమం కోసం విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యమాన్ని చేశారు 1200 మంది ప్రత్యేక తెలంగాణ కోసం బలిదానాలు చేసుకున్న విషయం మనకు తెలిసింది కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు విద్యార్థులకు నిరాశే మిగిలింది కావున కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే మరో ఉద్యమానికి తెరలేపాలి కావున నిరుద్యోగులు విద్యార్థులు 8వ తారీఖున జరిగే విద్యార్థి గర్జనకు వేల సంఖ్యలో పాల్గొని నిరుద్యోగులకు విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వానికి తెలిసే విధంగా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి వి ఎఫ్ జిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్ , గోవిందరావు పేట మండల బి వి ఎఫ్ కన్వీనర్ గడ్డం ప్రవీణ్ ములుగు జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సంగి సందీప్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

మాజీ స్పీకర్ సిరికొండ

నవతెలంగాణ-టేకుమట్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు, ఆర్థికంగా నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడద్దని ప్రభుత్వం అందరినీ ఆదుకుంటుందని మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. టేకుమట్ల రాఘవరెడ్డి పేట వాగుపై కూలిన బ్రిడ్జిని, వాగు పరివాహక ప్రాంతాలలో కొట్టుకపోయిన పంటలను బుధవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి కూలిపోవడం దురదష్టకరమని, బ్రిడ్జి కూలిపోవడం వల్ల వాగవతలి గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోవడం బాధాకరమన్నారు. వాగులు, వంకలు, చెరువులు, బ్రిడ్జిలు, రోడ్లు తెగిపోయేలా వర్షాలు పడతాయని ఎవరూ ఊహించలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులు ఆందోళనకు గురి కావద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కత్తి సంపత్, సర్పంచులు గునిగంటి మహేందర్, బిల్లా కంటి ఉమేందర్రావు, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, చింతలపల్లి విజయ స్వామి రావు, ఉమ్మడి చిట్యాల మండల మాజీ జెడ్పిటిసి కాత్రేవుల సాయిలు, చిట్యాల,రేగొండ మండలాల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బిఆర్ఎస్ యువజన నాయకులు సాగర్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

75 కుటుంబాలకు కిచెన్ సెట్స్, టార్పాలిన్ కవర్స్ అందజేత

నవతెలంగాణ - ములుగు

ఏటూర్ నగర్ మండలంలోని ఎలిశెట్టి పల్లి గ్రామస్తులకు రెడ్ క్రాస్ సొసైటీ ములుగు ఆధ్వర్యంలో బుదవారం 75 కుటుంబాలకు కిచెన్ సెట్స్, టార్పాలిన్ కవర్స్ ను డిస్టిక్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డాక్టర్ అప్పయ్య ఎలిశెట్టిపల్లి గ్రామస్తులందరికి చెల్పాక ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పునరావాస కేంద్రంలో ఉండగా వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య మాట్లాడుతూ డిస్టిక్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్కడ ఎలాంటి విపత్తు వచ్చినా రెడ్ క్రాస్ సొసైటీ ముందుండి బాధితులకు అండగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి ఆపద సమయంలో పకతి వైపరీత్యాలను ప్రజలు కూడా గమనిస్తూ ప్రభుత్వం యొక్క సూచనలను పాటించి ప్రభుత్వానికి అధికారులకు సహకరిస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కమిటీ సభ్యులు కొత్తపల్లి ప్రసాద్ రావు, ములుగు జిల్లా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శిరూప సతీష్ కుమార్, కార్యదర్శి చుంచు రమేష్ జిల్లా ఏంసి మెంబర్స్ కొట్టే రాజిరెడ్డి,గూడూరు మహిపాల్ రెడ్డి,కోగిల సారయ్య, ముసుకు గోవర్దన్, బండి ఈశ్వర్ ఎలిశెట్టి గ్రామ ఎంపీటీసీ, సర్పంచ్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జీఎస్సార్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని అంకుషాపూర్ గ్రామ వరద ముంపు బాధితులకు టిపిసిసి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు బుధవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పర్యటించి వరద ముంపుతో సర్వం కోల్పోయిన బాధితులకు నిత్యావసర కిట్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 2 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరదలతో నష్టపోయిన ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వరదలతో సర్వం కోల్పోయిన గ్రామ ప్రజలకు సింగరేణి జెన్కో సేవ్ నిధులు, విపత్తు నిధులతో అభివద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. తక్షణ సాయం కింద గ్రామస్తులకు ఒక్కొక్క కుటుంబానికి 50వేలు, మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, నాయకులు ప్రకాష్ రావు, తక్కళ్ళపల్లి రాజు, నీరటిమహేందర్, పులి శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ రావు, శ్రీకాంత్, వంశీ, లింగమూర్తి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు దుస్తువుల పంపిణీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలం మొరంచపల్లిలో వరద బాధితులకు హైదరాబాద్ పి జె ఎస్ పౌల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 300 బాధిత కుటుంబాలకు దుస్తువులను చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిషోర్ రెడ్డి, థామస్, సంత పౌల్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

పలు కుటుంబాలకు సీఎన్నార్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్, పివినగర్, వళ్లెంకుంట గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి బుధవారం పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి చేయుతనిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఎన్నార్ అనుచరులు పాల్గొన్నారు.

వెయ్యి కొట్టు.. పోడు బుక్కు పట్టు ?

నవతెలంగాణ -మహాముత్తారం

లంచం లేనిదే ఏ పని జరగదు అన్నదానికి నిదర్శనం మహా ముత్తారం మండలంలోని సింగంపల్లి గ్రామపంచాయతీ. ఇక్కడ ఆదివాసులే అధికంగా ఉంటారు. బయట ప్రపంచంతో సంబంధం లేకుండా వారి పనుల్లో నిమగ్నమై ఉంటారు. ఇది అదను చూసుకొని ఇక్కడి కార్యదర్శి వీరయ్యది గ్రామపంచాయతీలో హవా ఉంటుంది. ఆయన చెప్పిందే జరగాలి లేదంటే అంతే, తెలంగాణ ప్రభుత్వం గిరిజన, ఆదివాసులకు పొడు పట్టాలి ఛేందుకు సిద్ధమవ్వగా ఫారెస్ట్ అధికారులకు, గ్రామ కార్యదర్శులకు బాధ్యతలు ఇచ్చారు. గత సంవత్సరం నవంబర్ లో సింగంపల్లి పొడు భూముల సర్వే సమయంలో కార్యదర్శి వీరయ్య దరఖాస్తు చేసుకున్న ఆదివాసుల దగ్గర వెయ్యి రూపాయలు ఇస్తేనే సర్వే చేస్తామని అనడంతో ప్రతివారు 1000 రూపాయలు ఇచ్చారు. ఇలా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో వారందరి నుండి 1000 రూపాయల చొప్పున వసూలు చేశాడు. అనంతరం మండలం లోని ప్రతి గ్రామంలో పోడు భూముల పట్టాల పంపిణీ అధికారికంగా చేశారు. సింగంపల్లిలో మాత్రం అధికారికంగా కాకుండా అనాది కారికంగా నాలుగు గోడల మధ్య 1000 కొట్టు పట్టపట్టు అనడంతో చేసేదేమీ లేక కొంతమంది ఆదివాసులు డబ్బులు అప్పజెప్పారు. ఇంకొంతమంది డబ్బులు లేని నిరుపేదలు నవ తెలంగాణను సంప్రదించారు. వెంటనే స్పందించి గ్రామంలో కొంతమంది రైతులను నేరుగా సంప్రదించగా డబ్బులు ఇచ్చామని సింగంపల్లి ఆదివాసి రైతులు తెలిపారు. ఇంకొంతమంది గ్రామస్తులు. కార్యదర్శి మా గ్రామంలో ఆయన ఎప్పుడొస్తారో ఎప్పుడు వెళ్ళిపోతారో తెలియదని అంటున్నారు. ఇలా గ్రామ ప్రజలకు అందుబాటులో లేకుండా ఎక్కడి పనులు అక్కడే అన్న చందంగా సింగంపల్లి గ్రామ పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. పై అధికారులు స్పందించి తమ డబ్బులు ఇప్పించాలని అధికారులను కోరుతున్నారు. ఇదే విషయమై కార్యదర్శిని ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

ప్రభుత్వం అండగా ఉంటుంది.

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని బిఆర్ఎస మంథని నియోజకవర్గ ఇంచార్జి, పేద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. మండలంలోని కొండంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త శనిగరం పోచయ్య కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు.అధైర్య పడవద్దు అన్నివిధాల ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువత నాయకుడు జక్కు రాకెష్,బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఎండి తాజొద్దీన్, సర్పంచ్ అడ్లూరి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని నేతకాని కులానికి చెందిన వద్దులు కొట్టాల మల్లమ్మ, ఆమె భర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం బాధిత కుటుంబీకులను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి పరామర్శించి రూ.3000 ఆర్థిక సాయం చేశారు. అలాగే రైస్ బాగ్ అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోచన్న గుంపుల రవి, మాడెం రాము చిలుముల మధు దుర్గం పోషన్న తలారి శ్రీనివాస్ చిలుముల వెంకన్న గుంపుల రామయ్య దుర్గం రాజయ్య సుంకరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చెంచు కాలనీని ధర్మ సమాజ పార్టీ సందర్శన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గణప సముద్రం నిండి బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురైన 40 చెంచు కుటుంబాలను బుధవారం ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు సందర్శించి ఓదార్చారు. వరద ముంపుకు గురై ఇళ్లలోకి నీరు చేరడంతో బియ్యం వస్తు సామాగ్రి నీటిలో మునిగి తీవ్ర నష్టం జరిగిందన్నారు. నష్టం జరిగిన ప్రాంతాన్ని ఇప్పటివరకు మండలంలో ఉన్న అధికారులు ఇప్పటివరకు అంచనా వేయపోగ, జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దష్టికి తీసుకుపోలేదన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు ప్రభుత్వం స్పందించి కాలనీ వాసులకు తక్షణ సాయంగా 20,000 రూపాయలను అందించి బాదిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు తెలిపారు, కాలనీలో పేరుకుపోయిన చెత్తనువెంటనే తొలగించి పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టి, అంటువ్యాధులు ప్రబలకుండా కాలనీని శుద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కండే రవి, కోగిల జితేందర్,కుర్రి స్వామి, కండె సదయ్య, పొనగంటి సతీష్, ఇంజపెల్లివిక్రమ్ అల్లూరి వేణు, చెన్నూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు

బాధితులకు రైల్వే కాంట్రాక్టర్ల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటిడిఏ

వరదల్లో ఇండ్లు మునిగి నరావాస కేంద్రాల్లో కాలం గడుపుతున్న కొండాయి, మల్యాల, ఎలి శెట్టిపల్లి వరద బాధితులకు ఇండియన్ రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ బందం బుధవారం ఆర్థిక సహాయాన్ని అందించింది. 8 మంది కలిసి 222 మంది బాధితులకు ఒక్కొక్కరికి మూడు వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. బాధితులు భయపడవద్దని ధైర్యం తెలిపారు. దాతలు ఇచ్చే దేనినైనా వధా చేయకుండా ఇంటి నిర్మాణానికి ఉపయోగించుకోవాలన్నారు. ఆర్థిక సాయం చేసిన వారిలో కే సురేందర్ రావు, అప్సర రియాజ్, ఆనందరావు, జే రఘు , ఎల్ ఎస్ రెడ్డి, పి వి జి ఎస్ రెడ్డి, పి వెంకటేష్, సి వెంకటేశ్వర్లు ఉన్నారు.

సేవా భారతి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో బుధవారం ఇటీవల సంభవించిన వరద విపత్తుకు గురై సర్వస్వం కోల్పోయిన వరద బాధిత కుటుంబాలకు ములుగు జిల్లా సేవా భారతి ఆధ్వర్యంలో ఓలం జనార్ధన్ నీలిమ ఆకాష్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వోలం బుచ్చిలింగం సువర్ణ కేసముద్రం సమకూర్చిన నిత్యావసర వస్తువుల కిట్లను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారి చేతుల మీదుగా ప్రారంభించి వితరణ చేయడం జరిగింది.ఒక్కొటి పదిహేను వందల రూపాయల విలువ కలిగిన,పద్నాలుగు రకాల నిత్యావసర వస్తువులతో కూడిన ఒక లక్షా పదిహేడు వేల రూపాయల విలువ గల కిట్లను, వరద తాకిడికి గురై, దుర్భర స్థితిలో ఉన్న 78 వరద బాధిత కుటుంబాలకు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సేవాభారతి సేవా ప్రముఖ్ చల్లగురుగుల మల్లయ్య,బాధ్యులు ముక్కు సుబ్బారెడ్డి, వోలం శ్రీనివాస్, మంచన మనోహర్,మాడూరి దినేష్, బొడ రమేష్,దామరాజు సమ్మయ్య, కొత్త సుధాకర్ రెడ్డి, అడిచర్ల తిరుపతి, బద్దం జనార్ధన సత్యనారాయణ పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-చిట్యాల

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు బుధవారం మండలంలోని వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా నీటిమయం అయిపోయిన చిట్యాల మండలంలోని చైన్ పాక ,వెంచరామి గ్రామాల్లోని పలు కుటుంబాలకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ప్రత్యేక చొరవతో అందించిన 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులను ఆయా గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలకు అందజేశారు. మండల అధ్యక్షుడు అర పెల్లి మల్లయ్య చైన్ పాక సర్పంచ్ రేనికుంట్ల స్వరూప సదానందం, వెంచరమి సర్పంచ్ మల్లేష్ ఎంపీటీసీ భూక్యా సుజాత రాజు నాయక్, నాయకులు కచ్చుశ్రీనివాస్ బొమ్మ శరత్ కాసు కుమార్ జక్క వెంకటేష్, అందుకుతండా సర్పంచ్ సిద్దంకి భాస్కర్ నాయకులు కసర్ల దేవేందర్ మోహన్, రాజేందం పాల్గొన్నారు.

ఎంపీటీసీ ల గైర్హాజరు..వీగిపోయిన విశ్వాసం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిషత్ అధ్యక్షురాలు రాణి బాయిపై వేసిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది దీంతో పదవి కాలం పూర్తయ్యేంతవరకు ఆమె ఎంపీపీగా కొనసాగనున్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో బలని రూపణకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరు అవ్వడంతో ఎంపీపీ బన్‌సోడా రాణిబాయ్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో రమాదేవి వెల్లడించారు. ఎంపీపీ అవిశ్వాసం పై గత నెల రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెర పడినట్లు అయింది. గత నెల రోజులుగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో ఎంపీపీ రాణి బాయ్ చేసిన ప్రయత్నాలు ఫలించడంతో అనుకున్న విధంగానే కాంగ్రెస్ ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అండతో ఎంపీపీ పదవిలో కొనసాగనున్న రాణి బాయ్ అవిశ్వాస పరీక్ష నెగ్గిన తర్వాత మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు స్పష్టమైంది.ఈ నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద పోలీసులు 104వ సెక్షన్ విధించారు. మహాదేవపూర్ సీఐ కిరణ్, ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సయ్యద్ సర్ఫరాజుద్దీన్‌కు ప్రశంసా పత్రం



నవతెలంగాణ-హన్మకొండ

లయన్స్ క్లబ్ఆఫ్ హన్మకొండ అధ్యక్షుడు సయ్యద్ సర్ఫరాజుద్దీన్ ప్రశంసాపత్రం, నగదు రివార్డును అందుకున్నారు. బుధవారం హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్‌లో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ డైరెక్టర్ జీ. బాబురావు, గవర్నర్ ఎస్. వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. లయన్స్ క్లబ్ లో నూతన సభ్యులను చేర్పించినందుకు, ఉత్తమ సేవాలను ఆయన ప్రశంసా పత్రం, రివార్డు పొందారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ నయీంనగర్లో బుధవారం రోజున హన్మకొండ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధక్షుడు పల్లకొండ సతీష్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డివారికిపార్టీ ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంనాయిని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యార్థుల బలిదానాలను ఆసరాగా చేసుకొని ప్రభుత్వాన్ని చేపట్టారన్నారు. ప్రజలు టిఆర్ఎస్‌ను నమ్మి అధికారమిస్తే, రాష్ట్ర ప్రజలను, యువతను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బి. ప్రనీత్, ఎ.ప్రేమ్, అరుణ్, యశ్వంత్, ప్రనీత్, సుసత్, రోహిత్, అమీర్, శ్రవణ్, లవణ్, భరత్‌లు ఉన్నారు.

వడ్డెర కాలనీపై నేతల శీతకన్ను



వానస్తే వలవల..గాలిస్తే గలగల

మాకు దిక్కెవరు... ఓట్లప్పుడే కపట ప్రేమలు

మా కష్టాలను పట్టించుకునేది ఎవరు..

డబుల్ బెడ్రూమ్ లు ఇస్తామని పదేళ్లుగా హామీలు ఇస్తున్నారు

ఎన్నికలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరిస్తున్నారు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఓట్లప్పుడే మా వైపు వస్తారు..కల్లబొల్లి మాయమాటలు చెప్పి కపట ప్రేమతో కౌగిలించుకుంటారే తప్ప మా కష్టాలను పట్టించుకొనే నాదుడే లేదని..మాకు దిక్కెవరని వడ్డెర కాలనీ వాసులు ఆ భగవంతునికే మొరపెట్టుకుంటున్నారు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట జయశంకర్ జన్మస్థానంలోని వడ్డెర కాలనీ వాసుల కష్టాలు తీర్చే వారెవరని అధికారుల,ప్రజా ప్రతినిధుల రాక కోసం కంటిమీద కునుకు లేకుండా ఎదురుచూస్తున్నారు. కరెంటు లేకుండా కాలానీ మొత్తానికి ఒకే నల్లాతో కాలం వెల్లదీస్తున్నారు. గత ఎన్నికల ముందు అధికార పార్టీ నేతలు,ఎమ్మెల్యే సతీమణి వచ్చి వడ్డెర కాలనీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకొని గుండెలకు హద్దుకున్నారు.మీ కుటుంబాలకు మేము అండగా నిలుస్తాం కాలనీ వాసులందరికి మిషన్ భగీరథ పథకంలో ఇంటి ఇంటికి నల్లాలు ఇస్తాం, కాలానికి సిమెంట్ రోడ్లు వేయించి అందరికి డబుల్ బెడ్ రూమ్ గహాలను అందచేస్తాం అని భరోసానిచ్చారు. ఇలా ప్రతి ఓట్లప్పుడు మాకు వేస్తె మీ కష్టాలు తీరునట్లే అని గుండెలకు హత్తుకొని ఓట్లు వేయించుకున్నారు తప్ప పది సంవత్సరాలు గడుస్తున్నా నేటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కానీ తాగునీరు అందించడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేసారు.

చిమ్మని చీకట్లో పిల్ల పాపలతో ప్రాణాలను అరిచేతులో పెట్టుకొని కాలం వెల్లదిస్తున్నామని అంటున్నారు. ఈసారి ఓటు వేస్తె మీకాలని రూపురేఖలు మారుస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు. గెలిచాక మా కాలనీ వైపు కన్నెత్తి చూడలేదని అంటున్నారు. జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేస్తే కేవలం నాలుగు ట్రాక్టర్ల మొరం పోసి ముఖం చాటేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు కూడా నిరుపేదలంటే చిన్నచూపు ఎందుకని..మాపై ఎందుకు వివక్ష చూపుతున్నారని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. మా కాలనికి రోడ్డు గాని కరెంటు గాని ఎందుకు వేయడం లేదని మేము చేసిన తప్పేమిటని అంటున్నారు. మిషన్ భగీరథ పథకంలో ఎందుకు త్రాగునీరు అందించడం లేదని ప్రజా ప్రతినిధులను,అధికారులను అడుగుతున్నారు. మేము నిరుపేదలమై పుట్టడమే మేము చేసిన నేరమా అని అధికారులకు ఎన్నిసారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

గుడిసె వాసుల కన్నీటి గాధ..

గుడిసె వాసుల కాలనీలో కరెంటు, డ్రైనేజీ,రోడ్లు లేక మురికి గుంటల్లో దిన దిన గండంగా కాలాన్ని వెళ్లదీస్తున్నారు. వర్షం నీరు, వాడుక నీరు ఎక్కడికక్కడ నిలయాలుగా మారాయి. దోమ కాటుకు గురైన నిరుపేద గుడిసె వాసులు రోగాల బారిన పడి ఆస్పత్రి పాలవుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా కూడా రోడ్లు గాని డ్రైనేజీ గాని విద్యుత్ ఏర్పాటు చేయకపోవడం పై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పై మండిపడుతున్నారు. పేరుకే అక్కంపేటను ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని బిఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు తప్ప అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

హామీలిచ్చారు..అమలు చేయడం మరిచారు ....

గత 10 సంవత్సరాల నుండి రోడ్లు వేస్తాం,ఇండ్లు కట్టిస్తాం,కరెంటు,నీటి సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల ముందు హామీలిస్తూ గెలిచాక ప్రజాప్రతినిధులు హామీలను మరుస్తున్నారు..ఇప్పటికైనా రాష్ట్ర,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు దష్టి సారించి మా కాలనీని పరిశీలించి మా బాధలను తెలుసుకొని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి సౌకర్యాలు కల్పించాలని ధారంగుల ఎల్లమ్మ,మల్లక్క,రమ,వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రాజు కుమార్,ఐలయ్య,సలయ్య వడ్డెర కాలనీవాసులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

అమలుకు నోచుకోని ఎమ్మెల్యే హామీలు ?



నవతెలంగాణ-సంగెం

ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలుపరచలేదో అభివద్ధి ప్రదాత అని చెప్పుకుని తిరిగే ధర్మారెడ్డి సమాధానం చెప్పాలని గడపగడపకు గన్నోజు కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం తెదేపా ఇంచార్జి గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికి గన్నోజు అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంగెం గ్రామ ప్రజలకు ఇస్తానన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళితులకు మూడెకరాల భూమి,రైతుల రుణమాఫీ,రైతులకుఉచిత ఎరువులు,ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భతి,దళిత బంధు,కాళీ జాగా కలిగిన వారికి ఇల్లులు కట్టుకోవడానికి మూడు లక్షల రూపాయలు ఈ గ్రామాలలో ఎంతమందికి ఇచ్చారు, దీనికి ప్రజలకు సమాధానం చెప్పగలరా ధర్మారెడ్డి అని అన్నారు.రెండుసార్లు ప్రజలను మాయమాటలు చెప్పి,మోసం చేసి గద్దెనెక్కిన నువ్వు మళ్ళీ ప్రజల వద్దకు ఏమొఖం పెట్టుకొని వెళ్తావు,ఓట్లు ఎలా అడుగుతారని ఎమ్మెల్యే ధర్మారెడ్డిని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఇంటి ఇంటి కి తిరుగుతూ ప్రజల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు.ఒక్కసారి ఆలోచించండి స్థానికేతురుడైన ఒక దొర,ఒక బడా కాంట్రాక్టర్,దళితులను కించపరిచిన వ్యక్తి,దళిత ద్రోహి చల్ల ధర్మారెడ్డి అవినీతిపైన పోరాటం చేస్తున్న ఒక బీసీ బిడ్డను బీసీ బిడ్డగా,పరకాల నియోజకవర్గం స్థానికునిగా మీ ముందుకు వస్తున్నాను, నాకు అవకాశం ఇస్తే మీ సేవకునిగా ఉండి మీ అభివద్ధికోసం నిరంతరం పాటుపడతానని మీకు సేవ చేసే భాగ్యము కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో సంగెం,గీసుకొండ సీనియర్ నాయకులు గూడ సంపత్ రెడ్డి, సాంబరెడ్డి, నడికూడ మండల పార్టీ అధ్యక్షులు దెయ్యాల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బ్రహ్మం,ప్రధాన కార్యదర్శి బందెల శివ,పరకాల మండల పార్టీ అధ్యక్షులు లక్కం ప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంగబోయిన రవీందర్,వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రేగురి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు,గంగాధరి వీరాంజనేయులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా రాజకీయ ప్రవేశం

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజాసేవ పరమావధిగా రాజకీయ ప్రవేశం చేశానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఆమె పర్యటించారు. మొదటగా మండల కేంద్రంలోని జీపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. తదుపరి పెర్కవేడు, గట్టికల్, ఊకల్ గ్రామాల్లో పర్యటించి ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఊకల్ - కొండాపురం గ్రామాలను అనుసంధానం చేసే బీటీ రోడ్డు ధ్వంసమైన స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నెరవేర్చాలి అన్నారు. గ్రామాలను సస్యశ్యామలం చేయడంలో పారిశుధ్య కార్మికులేదే మొదటి భూమిక కనుక ప్రభుత్వం స్పందించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. వర్ష ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెర్కవేడు గ్రామంలో నాటు వేసి వ్యవసాయ కూలీలైన మహిళలతో మాట్లాడి వాడి కష్టాలను తెలుసుకున్నారు. ఊకల్ కొండాపురం గ్రామాలను అనుసంధానం చేసే బీటీ రోడ్డు వర్షపు నీటి ప్రవాహం దాటికి కొట్టుకుపోవడంతో సుమారు 200 ఎకరాల్లో వేసిన వరి పంట పూర్తిగా దెబ్బతిందని రైతులు ఆమెతో గోడును వెళ్ళబుచుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలుస్తుందని విన్నవించారు. ఆమెతో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, నాయకులు మచ్చనీల్లయ్య, కషరెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకష్ణ చార్యులు, ఎల్లయ్య, గబ్బేట బాబు, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మచ్చ రమేష్, మహమూద్, ఆఫ్రోస్, సాయిలు, రామ్మూర్తి, శ్రీనులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఏర్పాటుతోనే ఎరుకల జాతికి గుర్తింపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎరుకల సామాజికవర్గాన్ని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అన్నారు. ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంతో బుధవారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు లోకిని సమ్మయ్య, జిల్లా నాయకులు ఓని సదానందం, పల్లకొండ ప్రభాకర్, మానుపాటి రమేష్, పల్లకొండ హరికుమార్, ప్రశాంత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రాజు, సురేష్, సాంబశివలు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు తమ ప్రవర్తనను మార్చుకోవాలి

కేయూ సీఐ ముసుగు అబ్బయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

రౌడీ షీటర్లు తమ ప్రవర్తనను మార్చుకొని సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య అన్నారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ ఆదేశాల మేరకు కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో బుధవారం కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. మీ ద్వారా ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రౌడీ షీటర్ నెలకు రెండు పోలీస్ స్టేషన్‌లో హాజర్ కావాలని తెలిపారు.

సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా జీవించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా జీవించాలని పూర్వ విద్యార్థిని జయప్రదను తన తోటి మిత్రులు ఆశీర్వదించారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్‌పర్తిలో విద్యనభ్యసించిన 1993 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థిని నర్సంపేటలోని గురిజాలకు జయప్రద ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. ఆమె గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాదపడుతూ ఉంది. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థినీలు ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలలో మేమున్నామన్నా భరోసా ఇవ్వడం కుడా బాధ్యతే.. అలాంటి కోవలోకే 1993లో ఎర్రగట్టుగుట్ట సమీపంలోని స్కూలులో విద్యనభ్యసించిన విద్యార్థులు తమ బాల్య స్నేహితులలో ఒకరు తీవ్ర అనారోగ్యం బారిన పడగా మేమున్నామన్నా ధైర్యాన్ని నూరిపోస్తూ ఆ విద్యార్థికి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఘనత వీరిదే.. దాదాపు 30 మంది మహిళామణులు ఒకే చోట చేరి వత్తిరీత్యా ఉపాధ్యాయులు అయిన జయప్రద జన్మదిన వేడుకలు విష్ణు ప్రియ గార్డెన్స్ సమీపంలో వారి సగహంలో ఘనంగా నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందరూ ఎంతో ఉన్నతమైన ఉద్యోగ విధి నిర్వహణలో ఉన్న అప్పటి విద్యార్థులంతా తమ తమ స్థాయిలను మరచి దాదాపు 35 ఏళ్ల క్రింది బాల్య స్మృతులను నెమరు వేస్తూ ఉదయం నుండి సాయంత్రం దాకా స్నేహితురాలికి ధైర్యవచనాలు నూరిపోస్తూ గడిపారు..ఇందులో ప్రముఖ రచయిత్రి అరుణ కీర్తి పతాక రెడ్డి, మాధురి, అగ్రికల్చర్ ఆఫీసరు సునీత, డాక్టర్ కవిత, 30 మంది మిత్రులు పాల్గొన్నారు.

నేటి నుండి డి వార్మింగ్ మాత్రల పంపిణీ

డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-హన్మకొండ

జూలై 20 న నిర్వహించవలసి ఉన్న డి వార్మింగ్ మాత్రల పంపిణీ కార్యక్రమం భారీ వర్షాల మూలముగా వాయిదా వేయడం జరిగిందని ఇట్టి కార్యక్రమం ఆగష్టు 3 గురువారం నుండి ఇవ్వడం జరుగుతుందని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్.బి.సాంబశివరావు తెలియ చేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1-19 ఏళ్ల వయస్సు గల 2,33,201 పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలను (అల్బెండజోల్) ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియ చేశారు. ఇందు కోసం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ,గ్రామీణ అభివద్ధి శాఖ, మెప్మాఅన్ని సంక్షేమ హాస్టల్, కళాశాలల అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారుల సహకారంతో చేయడం జరిగిందని కావున ఆగష్టు 3న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 1-19 ఏళ్ల పిల్లలకు భోజన అనంతరం చేతుల పరిశుభ్రత పై అవగాహన కలిగించి అల్బెండజోల్ మాత్రలు తప్పక ఇప్పించాలని కోరారు. ఈ మాత్రలను అక్కడే మింగించాలని ఇంటికి ఇవ్వకూడదన్నారు. ఈ మాత్రల వలన ఎటు వంటి అపాయంగాని, సైడ్ ఎఫెక్ట్స్ గాని ఉండవని 3 వ తేదీన వేసుకోని పిల్లలకి ఈ నెల 10 వ తేదీన మాప్ అప్ రౌండ్ లో వేయడం జరుగుతుందన్నారు.

మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం స్థానిక మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర రావు,సర్పంచ్ శోభ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితోనే ఉన్నతమైన జీవితం

టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత స్వయం ఉపాధితోనే ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులో బుధవారం నిర్వహించిన డైరీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారులందరూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవడం కోసం స్వచ్ఛమైన పాలను నిత్యం సేవిస్తూ అధిక విటమిన్లు, ప్రొటీన్లు సమద్ధిగా అందేలా డైరీ పార్లర్ ఉపయోగపడతాయన్నారు. సమాజంలో యువత చెడు మార్గంలో పయణించి తమ జీవితాలను దుర్భరం చేసుకోవద్దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఉపాది రంగంలో రాణించాలన్నారు. యువత సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించి ముందుకు సాగాలన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాల వినియోగంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డైరీ నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు గురుమూర్తి శివకుమార్, జక్కుల రజితవెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, జాతీయ కార్యదర్శి ఇ.శంకర్, ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కంపెనీ కార్యదర్శి బి.దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చి బీఆర్ఎస్ ఓట్లు అడగాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి ఉంటే ఇంతకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి మళ్లీ ఓట్లు అడగడానికి రావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, వరదలతో కొట్టుకుపోయిన గంటలకు, వాగుల వెంబడి చెరువుల కట్టలు తెగి ఇసుక మేటలు పెట్టిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, గత సంవత్సరం కురిసిన వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఎన్నికల ప్రచారం నిర్వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రాష్ట్రం అంటూ రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతులపై కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే ఎలక్షన్ల ముందే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడగాలని హెచ్చరించారు. లేనిపక్షంలో రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ ఉండి రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబా రఘుపతి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, మండల కార్యదర్శి మామిండ్ల కొమురెల్లి, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి గోటుకుల రాజకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల పోశాలు, గాదం రమేష్, అంబోతు రఘు, కుమారస్వామి, తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన రావుల వీరస్వామి అనారోగ్యంతో బాధ పడుతూ మృతిచెందగా పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు స్పందించి బుధవారం రూ.20100లు విరాళాలు వసూలు చేసి మృతుడి కుటుంబానికి సర్పంచ్ తూటి పావని రమేష్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఆర్థిక సహాయం అందించిన వారిలో గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ బాణోత్ వీరన్ననాయక్, పులిశెరు రాజేందర్,పెద్దమ్మల రాజేందర్, బోనగిరి స్వామి,పాత్రికేయులు పడిదం శోభన్ బాబు,మహ్మద్ వహీద్,ముత్యం రాజు,పెండ్యాల రమేష్,పడిదం రాజేందర్,తొగరు విజయ పాల్ రెడ్డి,సలీం,కత్తి సురేష్,ఇలాగాల మహేందర్,పడిదంకట్టస్వామి,తదితరులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రీయ ఎరువులు వాడాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు సేంద్రీయ ఎరువులు మాత్రమే ఎక్కువగా వాడాలి అని డబ్ల్యు డబ్ల్యు ఎఫ్‌బిసిఐ ప్రతినిధులు అఖిల్ దేవ్,దివ్య,అసోసియేట్ డైరెక్టర్ వంశీకష్ణ తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారు పర్వతగిరి మారి సంస్థ నందు నర్సరీ మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అదేవిధంగా సిటీ కంపోస్ట్ బీసీఐ పత్తి రైతులకు భూసారం పెంచుట కొరకు తక్కువ ధరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. నేల పునరుత్పాదక వ్యవసాయంలో భాగంగా నేల నేలకోతకు గురి కాకుండా గట్ల వెంబడి టేకు మొక్కలు పెంచే విధంగా రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని పెంచే పద్ధతిలో భాగంగా రైతులు రసాయన ఎరువులు తగ్గించి, సేంద్రియ సేంద్రియ ఎరువులు మాత్రమే ఎక్కువగా వాడాలని,అలాగే పెంట మట్టి చెరువు మట్టి సిటీ కంపోస్ట్ పశువుల మందులు గొర్రెల మందులు పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా పంట మార్పిడి విధానాలను అలవర్చుకోవాల న్నారు. నవధాన్యాలు కవర్ క్రాప్ట్ అంతర పంటలు రక్షక పంటలు వేయాలని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ హర్ష ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్నారెడ్డి, శ్రీనివాస్, ప్రజ్వల్ కంపెనీ చైర్మన్ ప్రకాష్ రావు, పి యు మేనేజర్ శ్రీధర్ ,వర్షిని ప్రాజెక్ట్ కార్యకర్తలు జాటోతు భద్రు నాయక్,స్కై లాబ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ చైర్మన్‌గా పాలూరి శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

హనుమకొండ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన కాజీపేట రహ్మత్ నగర్ కు చెందిన డాక్టర్ పాలూరి శ్రవణ్ కుమార్ ను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ చైర్మన్‌గా నియమిస్తూ టిపిసిసి డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ గొట్టిముక్కల విశ్వ తేజేశ్వర్ రావు ఉత్తరువులు జారీచేశారు. ఈ ఉత్తరువుల కాపీని విశాల్ భవన్ లో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలూరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన నాయిని రాజేందర్ రెడ్డి గారికి అలాగే నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గొట్టిముక్కల విశ్వ తేజేశ్వర్ రావు కతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలూపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు, అల్ ఇండియా ఎస్.సి. డిపార్టుమెంటు కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, టిపిసిసి మాజీ కార్యదర్శి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకష్ణ, జిల్లా ఎన్ ఎస్ యు ఐ చైర్మన్ పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కే. అమర్, మంద రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అవసరం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి

నవతెలంగాణ-హసన్‌పర్తి

పోలీసు అవసరం లేని సమాజ నిర్మాణమే లక్ష్యమని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. మండల కేంద్రం హసన్‌పర్తి జడ్పీఎస్ఎస్ బాలికల విద్యాలయంలో బుధవారం ప్రధానోపాధ్యాయులు కుమార్, పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి జీవితం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు తమ జీవితాలను ఉన్నతమైన లక్ష్యలతో కొనసాగించినప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణించగలరన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, నైపుణ్యాల మెరుదల, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగి సమాజంలో గొప్ప వ్యక్తులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోనగిరి రాములు, గోపగాని రాజయ్య, చేరాలు, ప్రసాద్, రాజమౌళి, పీఈటీ నవీన్‌కుమార్, చంద్రకళ, రజని పాల్గొన్నారు.



యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేయూక్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి రేపటి నుంచి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ అన్నారు ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ గారు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులర్ చేస్తాము అన్నారు కాబట్టి ఆ మాటను నిలబెట్టుకోవాలి అని చెప్పి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ అన్నారు ఈ పాదయాత్ర సిద్దిపేట జిల్లా సీఎం కేసీఆర్ నియోజకవర్గం మరియు హరీష్ రావు గారి నియోజకవర్గం నంగునూరు మండలం కోనాయిపల్లి వరకు కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కన్వీనర్ రాజేష్ ఖన్నా జేఏసీ కో- చైర్మన్ జరుపుల చందులాల్, ఆర్ డి



ప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, శశిధర్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్ రావు ,డాక్టర్ బిక్షపతి, డాక్టర్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.